https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 18 సంచిక : 2 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | శుక్రవారం, సెప్టెంబర్,25, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

### ఎన్నికలకు సిద్ధం అవుతా'..

## సుప్రీం తీర్పుపై దానం నాగేందర్

**- సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం- న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన- ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం**

**హైదరాబాద్,సెప్టెంబర్,24:**ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. “కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాను” అని దానం నాగేందర్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు. ప్రజల మద్దతు తనకే ఉ ంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్




నుంచి పోటీ చేశారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ సీటు ఖాళీ అయినట్లు పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు అత్యున్నత న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది.

### యూపీలో కాలి బూడిదైన టూరిస్ట్ బస్సు..

## నిద్రలోనే 9 మంది సజీవదహనం

**- యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై టూరిస్ట్ బస్సులో చెలరేగిన మంటలు**
**- నిద్రలో ఉండగా ఒక్కసారిగా వ్యాపించిన అగ్నికీలలు**
**-మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం**

**లక్నో,సెప్టెంబర్,24:**ఉత్తరప్రదేశ్‌లోని యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం జరిగింది. వేగంగా వెళుతున్న ఓ స్లీపర్ టూరిస్ట్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో 9 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఈ బస్సు ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని మహోబాకు సుమారు 30 మందికి పైగా ప్రయాణికులతో బయలుదేరింది. గ్రేటర్ నోయిడా సమీపంలోకి రాగానే బస్సులో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ప్రమాద సమయంలో ప్రయాణికుల్లో ఎక్కువ మంది గాఢ నిద్రలో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే అగ్నికీలలు బస్సును పూర్తిగా చుట్టుముట్టాయి. భయాందోళనకు గురైన కొందరు ప్రయాణికులు కిటికీల నుంచి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే జేవార్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ



సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### వరంగల్ విమానాశ్రయానికి ‘రాణి రుద్రమ’..

## ఆదిలాబాద్‌కు ‘కొమరం భీం’ పేర్లు!

**- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లు ఖరారు- ప్రభుత్వ నిర్ణయానికి త్వరలో కేబినెట్ ఆమోదముద్ర- ఎయిర్‌పోర్టుల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి- చరిత్ర ఉట్టిపడేలా కొత్త డిజైన్లు రూపొందించాలని ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్,24:**వరంగల్‌లోని మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు ఖరారు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టుకు కాకతీయ రాణి రుద్రమదేవి పేరు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆదివాసీ యోధుడు కొమురం భీం పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు ఫైలును కేబినెట్ సమావేశం ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ పేర్లపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాలకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు పెట్టిన తరహాలోనే, తెలంగాణ చారిత్రక వైభవాన్ని, వీరుల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే, ఈ పేర్లను ఖరారు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ పంపనున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అయితే, మామునూరు ఎయిర్‌పోర్టుకు సమ్మక్క-సారలమ్మ పేరు కూడా పరిశీలనలో ఉందని, దీనిపై త్వరలోనే స్పష్టత రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమీక్షలో విమానాశ్రయాల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అధికారులు చూపిన డిజైన్లను చూసి “ఇవి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) డిజైన్లా?



లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో చేసినవా?” అని ప్రశ్నించినట్లు తెలిసింది. విమానాశ్రయాల నిర్మాణం అద్భుతంగా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం సూచనల మేరకు అధికారులు ఇప్పుడు కొత్త డిజైన్లను సిద్ధం చేసే పనిలో పడ్డారు. త్వరలోనే తుది డిజైన్లను మళ్లీ సీఎంకు సమర్పించనున్నారు.

### తిరుపతి వేదికగా అఖిల భారత డీజీపీల సదస్సు..

## హాజరుకానున్న ప్రధాని మోదీ, అమిత్ షా




**అమరావతి,సెప్టెంబర్,24:**ప్రతిష్ఠాత్మక 61వ అఖిల భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ల సదస్సుకు తిరుపతి జిల్లా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. జాతీయ భద్రత, పోలీసు వ్యవస్థ పనితీరు వంటి కీలక అంశాలపై చర్చించే ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. తిరుపతి జిల్లాలోని ఏర్పేడు సమీపంలో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) ప్రాంగణం ఈ సదస్సుకు వేదిక కానుంది. ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొంటారు. ఈ సదస్సులో దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల డీజీపీలు, కేంద్ర నిఘా సంస్థల అధిపతులు పాల్గొని దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా సుమారు 400 మంది ఐపీఎస్ అధికారులు ఈ సమావేశానికి హాజరవుతారని సమాచారం. జాతీయ స్థాయిలో ఇంతటి కీలకమైన సమావేశం ఏపీలోని తిరుపతిలో జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

### భారీ వర్షాలు.. జిల్లాల కలెక్టర్లకు కీలక

## ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు

**అమరావతి,సెప్టెంబర్,24:**ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముందస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించారు. జలాశయాలు, నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలను, ఇన్-ఫ్లోలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు. వరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉ ంచాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే



తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా, వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టంపై కచ్చితమైన అంచనాలు రూపొందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలిగించాలని కలెక్టర్లకు తేల్చి చెప్పారు.

## సీఈసీ జ్ఞానేశ కుమార్‌పై ‘అభిశంసన’ అస్త్రం!


ఢిల్లీ: కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాల్లో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల కాలంలో మొత్తం 14 సార్లు అభ్యంతరాలను ఎన్నికల కమిషనర్లు సందు, వివేక్ జోషి నమోదు చేశారు. ఫామ్-6లో జరిగిన మార్పులను వారు వ్యతిరేకించారు. మెజారిటీ లేని నిర్ణయాలు చట్ట విరుద్ధమని విపక్ష పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### సీఎన్ఎన్, పొలిటికో జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశం పునరుద్ధరించాలి

## ట్రంప్ నిషేధాన్ని రద్దు చేసిన అమెరికా న్యాయమూర్తి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థల జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశాన్ని నిషేధించిన నిర్ణయాన్ని ఫెడరల్ న్యాయమూర్తి తిప్పికొట్టారు. ఈ నిషేధం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే ప్రెస్ పాసులు పునరుద్ధరించాలని ఆదేశించారు. యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి టిమ్ కెల్లీ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 18న ట్రంప్ ప్రకటించిన నిషేధాన్ని సవాలు చేస్తూ ఈ మూడు సంస్థలు దాఖలు చేసిన దావాలో ఈ తీర్పు వెలువడింది. 14 రోజుల పాటు నిషేధాన్ని అమలు చేయవద్దని, ప్రెస్ పాసులు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. జాతీయ భద్రత కారణాలతో నిషేధం విధించినట్లు ప్రభుత్వం వాదించినా, దానికి ఆధారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ట్రంప్ స్వయంగా ఈ మీడియా సంస్థలు ‘అబద్ధాలు, నెగిటివ్ రిపోర్టింగ్’ చేస్తున్నాయని చెప్పి నిషేధించారని పేర్కొన్నారు. ఫస్ట్ అమెండ్‌మెంట్ కింద ప్రెస్ స్వేచ్ఛకు భంగం



కలిగిందని, డ్యూ ప్రాసెస్ లేకుండా నిషేధం విధించారని జర్నలిస్టులు వాదించారు. ఈ న్యాయపోరాటం నవంబర్ 3న జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు వచ్చింది. ప్రెస్ ఫ్రీడమ్ సంస్థలు, అనేక మీడియా గ్రూపులు ఈ మూడు సంస్థలకు మద్దతు ప్రకటించాయి.

### తిరుపతి వేదికగా అఖిల భారత డీజీపీల సదస్సు..

## హాజరుకానున్న ప్రధాని మోదీ, అమిత్ షా

**అమరావతి,సెప్టెంబర్,24:**
ప్రతిష్ఠాత్మక 61వ అఖిల భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ల సదస్సుకు తిరుపతి జిల్లా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. జాతీయ భద్రత, పోలీసు వ్యవస్థ పనితీరు వంటి కీలక అంశాలపై చర్చించే ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. తిరుపతి జిల్లాలోని ఏర్పేడు సమీపంలో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) ప్రాంగణం ఈ సదస్సుకు వేదిక కానుంది. ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొంటారు.
ఈ సదస్సులో దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల డీజీపీలు, కేంద్ర నిఘా సంస్థల అధిపతులు పాల్గొని దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా సుమారు 400 మంది ఐపీఎస్ అధికారులు ఈ సమావేశానికి హాజరవుతారని సమాచారం. జాతీయ స్థాయిలో ఇంతటి కీలకమైన సమావేశం ఏపీలోని తిరుపతిలో జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కొంప ముంచుతున్న కృత్రిమ కొరత




కాకినాడ,: ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. విపక్షైసీపీఆయకులునిపై నిరసనలు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏపీలో ఈ పరిస్థితి నెలకొందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి కొరత లేదని కూటమి అధికారంలో ఉన్న ఏపీలో మాత్రం ప్రజలకు పెట్రోల్,డీజిల్ దొరకడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అయితే సమస్యకు ప్రధాన కారణాలు పానిక్ కొనుగోళ్లు, సరఫరా ఆలస్యాలు, పరిశ్రమల డిమాండ్ మార్పులు అని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4,500కి పైగా పెట్రోల్ బంకుల్లో 10?70 శాతం మూతపడ్డాయి. కర్నూలు, నంద్యాల్, గోదావరి, విశాఖలో నో స్టాక్ బోర్డులు కనిపించాయి. రోజువారీ 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9 వేల కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలకు 50 శాతం అధిక డిమాండ్ ఏర్పడటంతో సంక్షోభం తీవ్రమైంది.దొరకదనే కారణంతో చాలా మంది అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు.పానిక్ భయంతో అనవసర కొనుగోళ్లు పెరగడం కొరతకు ప్రధాన కారణం. సాధారణ అమ్మకాలకు రెట్టింపు డిమాండ్ వచ్చింది. పారిశ్రామికులు అధిక ధరల కారణంగా రిటైల్ డీజిల్‌కు మారారు,వ్యవసాయ రంగంలో కూడా డిమాండ్ పెరిగింది. యుద్ధాలు, ఆయిల్ కంపెనీల రెండు రోజుల ఆలస్య సరఫరా, క్రెడిట్‌కు బదులు క్యాష్ డిమాండ్ కృత్రిమ కొరతను మరింత పెంచాయి. సీఎం చంద్రబాబు పరిస్థితిపై సమీక్షలు నిర్వహించారు. అధిక సరఫరా కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కొరత లేదని, పోయోకపోతే డీలర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేటు సంస్థల సరఫరా ఆగిపోవడంపై కూడా చర్చించారు.పానిక్ కొనుగోళ్లు తగ్గిస్తే సమస్య త్వరగా సద్దుమణుగుతుంది. ఆయిల్ కంపెనీలు సరఫరాను మెరుగుపరచాలి, పరిశ్రమలకు ప్రత్యేక సరఫరా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం డీలర్లను పరిగణనలోకి తీసుకుని, పారదర్శకత పెంచాలి.

**పొలిటికల్ మైలేజ్ కోసం వైసీపీ:** ప్రజా సమస్యల పట్ల పోరాడాల్సిన అవసరం ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టాల్సిన బాధ్యత కూడా ప్రతిపక్ష పార్టీ మీద ఉంటుంది. కానీ ఏపీలో ఇందుకు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో అక్కడ కూటమి జోరు ముందు వైసిపి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోవలసిన పరిస్థితి ఆ పార్టీకి ఏర్పడింది.. ఏపీలో కూటమి ప్రభు త్వానికి సమాంతరంగా మరో పార్టీ లేదు కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ అక్కడ తుడిచి పెట్టుకుని పోయింది కాబట్టి.. వైసిపి నే అనధికారికంగా ప్రతిపక్ష హోదాలో ఉంది. ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆ మధ్య రైతుల సమస్యల మీద ధర్నాలు చేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక అనధికారిక ప్రతిపక్ష నాయకుడిగా అది ఆయనకులభించిన గౌరవం. ఆయన ఆ పని చేయాలి కూడా.. కాకపోతే ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని చెప్పి ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే జనం అసలు సహించ రు.ప్రస్తుతం మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కొనసాగుతోం ది. ఇప్పటికీ ఇరాన్ హార్మోజ్ జలసంధి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ జల సంధి మీదుగా సరుకు రవాణా కావడం లేదు.

# యాక్షన్ మోడ్ లోకి కేటీఆర్...




హైదరాబాద్,: రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచలన నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానే ఉంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో తొలి అడుగుగా.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై కేటీఆర్ దృష్టి పెట్టారు. దీనిలో జరిగే అవకతవకలను గుర్తించే బాధ్యతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో చేపట్టిన సర్ ప్రక్రియలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపే ప్రమాదం ఉందని.. బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందని కేటీఆర్ అంచనా వేశారు. ఈ క్రమంలో నకిలీ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించడం తోపాటు.. బీఆర్ ఎస్ అనుకూల ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలని తలసానికి కేటీఆర్ సూచించారు. దీనికి సంబంధించి పార్టీ తరఫున కార్యకర్తలను నియమించుకుని పర్యవేక్షించే అవకాశం ఆయనకు కల్పించారు. ఏ ఒక్క బీఆర్ ఎస్ సానుకూల ఓటు కూడా పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గత ఏడాది జరిగిన.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించారని.. అందుకే తాము నష్టపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియను అత్యంత నిశితంగా పరిశీలించాల ని సూచించారు.

అదేవిధంగా రాబోయే ఎన్నికలపైనా కేటీఆర్ ముందస్తుగానే సమీక్షలు నిర్వహించారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేరకు సానుకూలత ఉందన్న విషయాన్ని ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువె ళ్లాలని ఆయన సూచించారు. ప్రజల మధ్య ఉండే నాయకులే గుర్తింపు ఉంటుందని తేల్చేశారు.


తన సోదరి కవిత రాజకీయాలు.. ఆమె పెట్టుకున్న టీఆర్ ఎస్ పార్టీపైనా కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడారు. కొత్త పార్టీ అని పిలుస్తూ.. "కొత్త పార్టీలపై ఎవరూ స్పందించొద్దు. సమయం, సందర్భం చూసుకుని కేసీఆర్ సర్ స్పందిస్తారు. అప్పటి వరకు ఓపికగా ఉండండి. ఎన్ని పార్టీలు వచ్చినా.. కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంలో రెచ్చిగొట్టే వ్యాఖ్యల విషయంలో మీరు అప్రమత్తంగా ఉండండి" అని నాయకులకు తేల్చి చెప్పారు. త్వరలోనే జిల్లాలు, మండలాల వారీగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

# గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ..

## ఏపీకి 11,056 కోట్లు.. ఇదీ బాబు మార్క్ పరిపాలన.. సంపద..

విజయవాడ,: ఒక ఎకో సిస్టం డెవలప్ కావాలంటే అక్కడ అనుకూల పరిస్థితులు సృష్టించాలి. అవి సృష్టించాలంటే అక్కడి నాయకత్వానికి దూర దృష్టి ఉండాలి. అలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలడు. దానికోసం అవకాశాలను సృష్టించగలడు. అంతిమంగా ఆ ప్రాంతాలను గొప్పగా వృద్ధి చేయించగలడు. అలాంటి నాయకుడే ఇప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన దార్శనికత వల్ల ఏపీ కథ మొత్తం మారిపోయింది.ఏ ప్రభుత్వానికైనా ఆదాయం అత్యంత అవసరం. ఎందుకంటే ఆదాయం ఉంటేనే అభివృద్ధి పనులు చేయడానికి సాధ్యమవుతుంది. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుంది. ఆదాయం రావాలంటే ప్రజల్లో నమ్మకం పెరగాలి. కొనుగోలు శక్తి పెరగాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి.. అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఏపీ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేది. అప్పులు మాత్రం దారుణంగా ఉండేది. ఈ క్రమంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన అనుభవాన్ని మొత్తం రంగరించారు. ఫలితంగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది.ఏపీ రాష్ట్రానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయాన్ని పరిశీలనకు తీసుకుంటే.. గత ఆర్థిక సంవత్సరం అద్భుతమైన వృద్ధి కనిపించింది. అంతకుముందు ఏడాదితో పోల్చి చూస్తే ఇది ఏకంగా 25% ఎక్కువ. బడ్జెట్ అంచనాలను దాదాపు 98.4% సాధించింది. 2024–2025లో 8, 847 కోట్లుగా ఉన్న ఆదాయం.. 2025–26 లో 11,056 కోట్లకు చేరుకుంది. డిజిటల్ విధానం, పరిపాలన సంస్కరణల వల్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల కనిపించింది.. ఈ స్థాయిలో ఆదాయం సాధించడం అంటే మామూలు విషయం కాదు.. పైగా ఇంతటి వృద్ధి అన్ని రకాల వసతులు ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్యం కాలేదు.

కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం.. రాజధాని నగరంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతూ ఉండడం.. ప్రభుత్వపరంగా సానుకూల నిర్ణయాలు కనిపిస్తూ ఉండడంతో.. ఏపీ రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం అమాంతం దూసుకుపోయింది.. ఇదే జోరు గనుక కొనసాగితే వచ్చే రోజుల్లో కూడా ఆదాయం మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు"ఆంధ్రప్రదేశ్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పటి మాదిరిగా ఒత్తిడి లేదు. అన్ని అనుమతులు త్వరగానే వస్తు




న్నాయి. భూమి కేటాయింపులు కూడా జరిగిపోతున్నాయి.. ప్రభుత్వం రంగంలోకి దిగి అన్ని రకాల అనుమతులు త్వరగానే లభించేలా చేస్తుంది. ముఖ్యంగా డిజిటల్ విధానంలో భూ వ్యవహారాలు సాగుతు న్నాయి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతున్నాయి. ఇవి మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని" భూములు కొనుగోలు చేస్తున్న వారు అంటున్నారు.

**గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ**

విశాఖపట్నం ప్రాంతాన్ని పర్యాటకంగానే ఇప్పటిదాకా చూశారు. అయితే ఆ నగరంలో మరో కోణాన్ని చూశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. అందువల్లే ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. 2014 నుంచి 2019 వరకు విశాఖపట్నంలో విస్తృతంగా రోడ్లను నిర్మించారు. ఐటీ కార్యకలాపాలకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని కార్పొరేట్ కంపెనీలకు సంకేతాలు పంపించారు. దీంతో మనదేశంలో పేరుపొందిన కంపెనీలు శాఖలను ఏర్పాటు చేశాయి. 2019లో ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత ఐటీ కార్యకలాపాలు మందగించాయి.మళ్లీ ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం రూపు రేఖలు మారిపోతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఇప్పటికాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పనిచేసే డేటా సెంటర్లు కూడా విశాఖపట్నంలో ఏర్పాటు కాబోతున్నాయి. దీనికి తోడు క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో కూడా విశాఖపట్నం అగ్రగామిగా వెలుగొందడానికి అడుగులు వేస్తోంది.

# 3 రోజులు బ్యాంక్ ఎంప్లాయిస్ సమ్మె నేపథ్యంలో వినియోగదారులనుఅప్రమత్తం చేస్తున్న బ్యాంకు యాజమాన్యాలు

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 24 (డీకే చాటింపు):యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్ (యుఎఫ్ బియు) ఉద్యోగులు ఈనెల 28 ,29 ,30 తేదీలలో సమ్మె చేస్తున్న దృష్ట్యా జాతీయ బ్యాంకులు ఖాతాదారులను అప్రమత్తశీ చేస్తోంది. శుక్రవారం మాత్రమే బ్యాంకులు పనిచేస్తాయని శనివారం నాలుగవది కావడంతో బ్యాంకులు మోసి ఉంటాయని ,కావున ఖాతా దారులు తమ లావాదేవీలను నగదు ఉప సంహరణలను అవసరాలకు రేపటి రోజున వినియోగించుకోవాలని కెనరా బ్యాంక్ ,ఎస్బిఐ , యు బి ఐ, గ్రామీణ బ్యాంకులు తదితర జాతీయ బ్యాంకుల యాజమాన్యాలు ఖాతాదారులకు ఎస్ఎంఎస్ ల ద్వారా తెలియ పరుస్తున్నారు. నెట్ బ్యాంకింగ్ ఏటీఎం లను వినియోగించుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా తప్పని పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నామని వినియోగదారులను ఇబ్బంది పెట్టాలని మా ఉద్దేశం కాదని ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యాలు ప్రభుత్వాలు మొండికేస్తున్నాయని అందుకే సమ్మెకు దిగాల్సి వచ్చిందని యూనియన్ నాయకులు విన్నవించారు. కోవిడ్, అనేక విపత్తులలో పనిచేశామని, బ్యాంకు పని వేళలకు మించి పనిచేస్తున్నామని అయిన యాజమాన్యాలు స్పందించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.




# సారంగపూర్ ఫ్యాక్టరీ నీ ప్రభుత్వమే నడిపించాలి

## ఆకుల పాపయ్య డిమాండ్



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 24 (డికె చాటింపు):మూతపడిన సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించి బెల్లం కేంద్రం మార్చి ప్రభుత్వమే నడిపించాలని ట్రాక్టర్లతో స్థానిక తహసీల్దార్ ఆఫీస్ వరకు చెరుకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య, దుపల్లి లక్ష్మా రెడ్డి, తాడేం రాజారెడ్డి, పోచారం సంతోష్ మాట్లాడారు.ఒకనాడు మంచి లాభాలతో నడిచిన సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ వల్ల రైతులు అనేక లాభాలు గడించారాని వారి పిల్లల చదువులు,ఇండ్లు కట్టుకోవడం,పెళ్లిలు తదితర అనేక ఆర్థిక అభివృద్ధికి ఈ ఫ్యాక్టరీ తోడ్పడిందని వారన్నారు.కేంద్ర ప్రభుత్వం చక్కెర పాలసీలతో పాటు అవినీతి అధికారుల మూలంగా నష్టాల్లో కురుకపోయిందని, మూత పడిందని ఈ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించే బాధ్యత మీ మీదనే,రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీదనే ఉందని వారు కోరారు. ఈ ప్రాంతంలో 80 గ్రామాలలో రైతులందరూ చెరుకు పండించేందుకు ముందుకు వస్తున్నారని ప్రభుత్వం రైతుకు లాభసాటి ధర చెల్లిస్తామని, విత్తనము ఉచితంగా ఇస్తామని రైతులను ప్రోత్సహించవలసిన బాధ్యత మీ మీదనే ఉందని వారన్నారు.ఆ రోజుల్లో బంగారం ధర 100 రూపాయలు ఉండేదని,ప్రస్తుతం లక్షన్నర ఉందని,అప్పట్లో ఫ్యాక్టరి కోసం రైతులు 100 రూపాయలు సభ్యత్వం చెల్లించారని,పెద్ద మొత్తం రైతులు సభ్యత్వం ద్వారానే ఫ్యాక్టరీ ఏర్పాటయిందని వా రన్నారు. పీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి ,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫ్యాక్టరీ విషయంలో సానుకూలంగా ఉన్నా...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడతామన్నారని గుర్తు చేశారు.ఏలినివో ప్రభావంతో ప్రభుత్వం అరుతడి పంటలవైపు వెళ్లాలని చెప్పుతుందని, చెరుకు పంట వేసుకోవాలన్నారు.బెల్లాని కున్న డిమాండ్ మూలంగా ఫ్యాక్టరిని బెల్లం కేంద్రం గ మర్చి 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొట్టె గంగాధర్,మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యదర్శి, అగ్గు చిన్నయ్య ఎప్పిఓ చైర్మన్, గంగాధర్,కే.జనార్దన రెడ్డి,సాయినాథ్ రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత గణపతికి ప్రణామాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 24, డీకే చాటింపు:–అభిమన్యు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర ప్రతి సంవత్సరం పర్యావరణ హిత గణపతినే ప్రతిష్టిస్తూ అందమైన మండపంలో పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తుంది. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ పర్యావరణ హిత గణపతి ని దర్శించుకోవడం జరిగింది. పురం శ్రీధర్, సురేందర్ కు స్వామివారి ఉత్తరీయం తో ఆహ్వానం పలికి స్వామి విశిష్టత గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పురం శ్రీధర్ మాట్లాడుతూ అభిమన్యు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 40సంవత్సరాలుగా విశిష్టమైన గణపతిని వివిధ రూపాలలో వెన్న, నెయ్యి, ఐస్ క్రీమ్, తులధాన్యాలు, పెన్సిల్, కొబ్బరి, పోకలు, పేపర్, దారం, సమిధలు తదితర పర్యావరణ హిత పదార్థాలు, వస్తువులతో అత్యంత శ్రద్ధా భక్తితో తయారు చేయబడిన మహాగణపతిని పూజించి వైభవంగా నిమర్జనం చేయడం జరుగుతుందని తెలియజేశారు.




# సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సౌజన్యంతో రీడ్ ద స్కూల్ లో ఏక్ పేడ్ మా కే నామ్ ప్రోగ్రాం

హైదరాబాద్, సెప్టెంబర్ 24, డీకే చాటింపు:–బాలాపూర్ షాహిన్ నగర్ లో గల రీడ్ ద స్కూల్ విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ సహజవనరుల పట్ల అవగాహన కల్పిస్తూ స్కూల్ ప్రిన్సిపాల్ రిజ్వానా మొహియుద్దీన్ ఏక్ పేడ్ మా కే నామ్ ప్రోగ్రాం ను నిర్వహిస్తూ విద్యార్థులకు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మొక్కల ను అందజేసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ కు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మొక్కలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు తమ పేరెంట్స్ తో, అమ్మతో కలిసి మొక్కలు నాటి సెల్ఫీలు పంపించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రీడ్ ద స్కూల్ కరస్పాండెంట్ సాబేక్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిరంతర కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అస్ఫక్ అహ్మద్ ఖాన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ రిజ్వానా మొహియుద్దీన్, టీచర్స్ యాస్మీన్ సుల్తానా, సోఫియా మజీద్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రిషిందర్ వర్మ ఎంపిక....




బెల్లంపల్లి (డీకే చాటింపు )జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అకెనపల్లి ప్రభుత్వపాఠశాలకు చెందిన రీషేందర్ వర్మ ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్ లు తెలిపారు.ఈనెల 11నుండి13వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జాతీయ పోటీలకు అర్హత సాధించడం బెల్లంపల్లి ప్రాంతానికి గర్వకారణం అని పేర్కొన్నారు.ఈనెల 26నుండి 30వరకు మహారాష్ట్రలోని శంబాజీనగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బెల్లంపల్లి విద్యార్థులు పాల్గొననున్నారు.జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీపడనున్న నేపథ్యంలో బెల్లంపల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు నిజామాబాద్ లో జరుగుతున్న క్యాంపులో సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.పాఠశాల, జిల్లా,రాష్ట్రస్థాయి పోటీల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులు జాతీయ స్థాయిలోను రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నారని,సాఫ్ట్‌బాల్ వంటి క్రీడలకు విద్యార్థుల్లో ఆదరణ పెరగడం,ప్రతిభావంతులకు జాతీయ స్థాయిలో అవకాశాలు లభించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జాతీయ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బెల్లంపల్లి ప్రాంతానికి,తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ సుద్దమల్ల వెంకటి , ఉప సర్పంచ్ రవి, వార్డు మెంబర్ రాజయ్య,విద్యార్థులు, తల్లిదండ్రులు,క్రీడా నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.పాఠశాల హెచ్ ఎం దామోదర్,పిడి రాజ్ మహ్మద్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# జీవించే హక్కుకు విఘాతం!




నేరం రుజువయ్యేవరకు ప్రతి నిందితుడూ నిర్దోషే అన్నది సహజ న్యాయసూత్రం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 నిర్దేశం ప్రకారం... ప్రతి పౌరుడికీ జీవించే హక్కు ఉంది. దానిని అకారణంగా కానీ, ఏ కారణంగానైనా కానీ నిర్దాక్షిణ్యంగా హరించడం న్యాయసూత్రాలకు విరుద్ధం. కానీ, దేశంలో వివిధ కేసుల్లో 5 లక్షల 30 వేల మందికి పైగా జైళ్లలో ఉంటే, అందులో 75 శాతం మంది నేరం రుజువు కాకుండానే అప్రకటిత కారాగార శిక్ష అనుభవించాల్సి రావడం విచారకరం. విచారణలో తీవ్రమైన జాప్యం, న్యాయాన్ని పొందలేని నిందితుల కుటుంబ నేపథ్యం, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో పాలకుల నిరంకుశ, ప్రతీకార భావన- అనేకమంది ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గిపోవడానికి కారణమవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకూ, సహజ న్యాయసూత్రాలకూ తీవ్రమైన విఘాతం కలిగిస్తోంది.

2020 ఢిల్లీ అల్లర్ల కేసులో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకుడు ఉమర్ ఖలీద్‌ను ఉపా చట్టం కింద అరెస్టు చేసి ఐదేళ్లు దాటుతోంది. ఇంతవరకూ విచారణ ప్రారంభం కాలేదు. ఛార్జిషీట్ దాఖలు ప్రక్రియ కూడా నత్తనడకన సాగుతోంది. మధ్యలో బెయిల్ కోసం అనేకసార్లు ప్రయత్నించినా కోర్టులు నిరాకరిస్తున్నాయి. 'భారీ కుట్ర' అంటూ దర్యాప్తు సంస్థలు బనాయించిన ఆరోపణలనే ప్రాథమిక ఆధారంగా పరిగణించి, బెయిల్ ఇవ్వటానికి నిరాకరించడం రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తోంది. ఏళ్ల తరబడిన నిర్బంధం తరువాత నిందితులపై నేరం రుజువు కాకపోతే- వారు కోల్పోయిన జీవితాన్ని ఎలా తిరిగి ఇస్తారన్న ప్రశ్న కూడా చాలా విలువైనది.

బ్రిటీషు పాలకులు భారత పౌరులపై ప్రయోగించిన నిర్బంధ, నిరంకుశ చట్టాలకు గంపగుత్త రూపం ఉపా. ఈ చట్టంలోని సెక్షన్ 43డి (5) ప్రకారం- దర్యాప్తు సంస్థ చూపించిన ప్రారంభ ఆధారాలనే నిజమన్నట్టు కోర్టులు భావించి, నిందితులకు బెయిల్ ఇవ్వకూడదనేది అత్యంత కఠినమైన నిబంధన. పూర్తి విచారణ జరపకుండానే ఎన్నేళ్లయినా జైలులో బంధించడం పట్ల అనేకమంది న్యాయనిపుణులు, ప్రజాస్వామ్యవాదులు మొదటినుంచీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. మత ప్రాతిపదికన పౌరసత్వ చట్ట సవరణ తీసుకురావటాన్ని దేశంలో అనేకమంది వ్యతిరేకించగా, ఉమర్ ఖలీద్ వంటి వారూ నిరసన ఉద్యమంలో పాల్గొన్నారు. అది రాజ్యాంగబద్ధమైన హక్కు. అదెలా భారీ కుట్ర, దేశద్రోహమూ అయిందో దర్యాప్తు సంస్థలు ఇంతవరకూ ఒక్క రుజువూ చూపలేదు. అయినప్పటికీ పదేపదే బెయిల్ నిరాకరణ కొనసాగుతోంది.

ఉపా లాంటి కేసుల్లో సైతం నిందితులను ఏళ్ల తరబడి నిర్బంధించడం సరైంది కాదని, అక్కడ కూడా బెయిల్ పొందటాన్ని హక్కుగా భావించాల్సి ఉంటుందని ఐదు రోజుల క్రితం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న వ్యాఖ్యానించడం- ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యాన్ని ముందుకు తెస్తోంది. 2019 -- 2023 మధ్య ఉపా చట్టం కింద 10,440 మందిని అరెస్టు చేసి జైళ్లలో ఉంచితే, ఇంతవరకూ విచారించి దోషులుగా తేల్చింది కేవలం 335 మందినే! మిగతా వారంతా కేవలం ఆరోపణలతోనే కారాగారాల్లో మగ్గుతున్నారు. ఇందులో మోడీ--అమిత్ షా హయాంలోని బిజెపి ప్రభుత్వం దురుద్దేశపూరితంగా బనాయించిన కేసులే ఎక్కువన్నది బహిరంగ రహస్యం. మోడీ రాజకీయ, పాలనాపరమైన విధానాలను ప్రశ్నించటమే దేశద్రోహమన్న తీరులో చట్టాలను దుర్వినియోగం చేయడం, దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. మానవీయ విలువలకు తలవొంపు.

ఇక సాధారణ కేసుల్లో కూడా లక్షలాది మంది సామాన్యులు విచారణ, బెయిళ్లు లేకుండానే చీకటి జైళ్లలో కునారిల్లిపోతున్నారు. ఇందులో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతుల వారే అత్యధికంగా ఉండడం గమనార్హం. విశాఖ ఏజెన్సీలోని వందలాది మంది ఆదివాసీలు గంజాయి కేసుల్లో ఇరికించబడి, విచారణ లేకుండానే కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

న్యాయసహాయం అందకపోవడం, పెద్దఎత్తున ధనరూపంలో పూచీకత్తులు చెల్లించే ఆర్థిక స్తోమత లేకపోవడం వారి విలువైన జీవితాన్ని జైలు గోడలకే పరిమితం చేస్తోంది. రాజ్యాంగ సూత్రాలూ, న్యాయ సుభాషితాలూ మాటలకే పరిమితం కావడం వల్ల ప్రయోజనం లేదు. పాలకుల కక్షకు, రాజకీయ దురుద్దేశాలకూ చట్టాలూ, న్యాయవ్యవస్థ ఉపకరణాలు కాకూడదు. అందుకే న్యాయవ్యవస్థ పౌరుల రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడే నిబద్ధతతో వ్యవహరించాలి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నట్టు- "రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే మనుషుల మీదే దాని జయాపజయాలు ఆధారపడి ఉంటాయి."

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

### కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత



జగిత్యాల: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం, పెగడపల్లి మండలంలోని బతికెపల్లి ఆరవెల్లి గ్రామల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, డిటి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి

### మాజీ మంత్రి జోగు రామన్న



ఆదిలాబాద్ : పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. జొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జైనథ్, బేల, ఆదిలాబాద్ మార్కెట్ యార్డులలో జొన్న పంట కొనుగోళ్లను మాజీ మంత్రి పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో రైతులు రోజుల తరబడి లోపల ఉండాల్సి వస్తుందని , కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పంటను కాంటా చేస్తున్న రైతులకు పట్టీలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా మార్కెట్ యార్డులలో రైతుల పంట తడిసిపోయి నష్ట పోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. లారీలు, హమాలీలు, గోదాముల కొరత కారణంగా పంట కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. జిల్లాలో జొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలవనున్నట్లు వెల్లడించారు.

## వైసీసీలో కాపు నేతల యాక్టివ్



విజయవాడ,: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖామంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి. తాడిపత్రిలో సవాల్ చేస్తూ నిలిచారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ హడావిడి చేసేవారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. లిక్కర్ స్కాంతో ఎంతో కొంత వెనుకేసుకున్నారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే రెడ్డి సామాజిక వర్గమే సింహభాగం లబ్ది పొందింది. అయితే ఇప్పుడు ఓటమి ఎదురు కావడంతో వారంతా సైలెంట్ అయ్యారు.రెడ్డి సామాజిక వర్గం వెళ్లిపోవడంతో కాపు సామాజిక వర్గంతో రాజకీయం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇది గ్రహించక కాపు నేతలు రెచ్చిపోతున్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్,బొత్స సత్యనారా యణ లాంటి వారితో రాజకీయాలు చేస్తున్నారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారితో మాట్లాడిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయిస్తున్నారు. వీరు సైతం జగన్ ఎంత చెబితే అంతా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని, పదవులను, ఆర్థిక ప్రయోజనాలను పంచుకున్న వారు మాత్రం ఇటువైపు చూడడం లేదు. అయితే ఇందులో జగన్ కుల ప్రయోజనం ఉంది. అది గ్రహించలేకపోతున్నారు వైసీపీలో ఉన్న కాపు నేతలు. తాము బాధితులుగా జగన్ చేతిలో మారిన వారు.. కాపులు అన్యాయానికి గురైపోతున్నారు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు.

గెలుపు ధీమా...: ఏపీలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా భావిస్తోంది.. అయితే అది ఎలా? ఆ పార్టీకి తెలియాలి. ఎందుకంటే ఆ పార్టీ ప్రజా పోరాటాలు చేయడం లేదు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం లేదు. గట్టిగా ప్రశ్నించడం లేదు కూడా. పోనీ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతున్నారా అంటే అదీ లేదు. నిన్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. కానీ చాలా నియోజకవర్గాల్లో అసలు ఈ ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు. పెద్ద పెద్ద నేతలు అంతా ముఖం చాటేసారు. అయినా సరే అధికారంలోకి వచ్చేస్తాం అన్న ప్రకటనలు మాత్రం విపరీతంగా వినిపిస్తున్నాయి. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2014 నుంచి 2019 మధ్య ఓకే.. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 ఎన్నికలను టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలను విచ్చలవిడిగా అమలు చేసేసింది. అభివృద్ధిని వదిలేయడంతో ప్రజలు దానిని ఒక నిర్లక్ష్యంగా గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ప్రజలు ఎలా భావించి కూటమికి అధికారం కట్టబెట్టారో.. అదే మాదిరిగా పాలన సాగుతోంది. ఒకవైపు కూటమిపాలనను పరిశీలిద్దాం. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిపై విషం చిమ్ముతుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ. ఇంకోవైపు పోలవరం నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఐటీ హబ్ గా మారుతుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రాయలసీమకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నా యి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నా యి. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల వేటనిషేధ భృతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్.. ఇలా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోంది. ఇన్ని జరిగాక కూడా తాము అధికారంలోకి వచ్చేస్తాం అంటూ పగటి కలలు కంటోంది వైయస్సార్ కాంగ్రెస్.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్యకు రావడం లేదు. వస్తేగిస్తే ఆ పార్టీ నేతల అరెస్టు సమయంలో పరామర్శలకు వస్తున్నారు. ప్రజా పోరాటాల్లో పాల్గొనడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పై ఉన్న కోపంతో అమరావతిని పడకేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అస్తవ్యస్తం చేశారు. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాలతో మరోసారి అధికారంలోకి రావాలని భావించారు. అది మొన్నటి ఎన్నికల్లో వికటించిన ఆయన గుర్తించలేకపోయారు. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళ్తున్నారు. అయినా అధికారం వచ్చేస్తుంది అంటూ ధీమాతో ఉన్నారు. అది ఎంత మాత్రం తగదు కూడా..

## క్యాబ్ సర్వీసుల్లో సరికొత్త విప్లవం..

# కిలో మీటరుకు రూ. 8 మాత్రమే




హైదరాబాద్,: ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలు భారత్‌లో రైడ్ హైలింగ్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న వేళ.. ఇప్పుడు వీటికి గట్టి పోటీ ఇచ్చేందుకు వియత్నాం ఎలక్ట్రిక్ వెహికిల్ మేకర్ విన్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంది. అతి త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు చూస్తోంది. ఇది భారత క్యాబ్ సర్వీసుల్లో పెను సంచల నాలు సృష్టిస్తుందని భావిస్తున్నారు. చాలా తక్కువ ధరల్లోనే ఎలక్ట్రిక్ క్యాబ్ సేవలు అందిస్తూ మార్కెట్‌ను షేక్ చేయాలని చూస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం క్యాబ్ సర్వీసుల్లో ఉన్నటువంటి ఓలా, ఉబర్ వంటి కంపెనీలు కిలోమీటరుకు సగటున రూ. 12 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తుండగా..విన్‌ఫాస్ట్ కిలోమీటరుకు రూ. 8 తోనే సర్వీసుల్ని లాంఛ్ చేయాలని చూస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే ఇది చాలా తక్కువగా ఉండటంతో వినియోగదారుల్ని ఆకర్షించే అవకాశం ఉందని భావిస్తున్నారు.క్యాబ్ సర్వీసుల్ని భారీ ఎత్తున లాంఛ్ చేసేందుకు.. గ్రేటర్ నోయిడాలో సుమారు 1000 టర్కోయిజ్ (ఆకుపచ్చ- నీలం) కలర్ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌ను పార్క్ చేసి ఉంచారు. ప్రస్తుతం డ్రైవర్లను నియమించుకునే దశలో ఉంది. ఇక్కడ వారికి కూడా ఆకర్షించే జీతాలు ఆఫర్ చేస్తుండటం విశేషం. నెలకు రూ. 40 వేల ఫిక్స్‌డ్ శాలరీతో నియామకాల్ని చేపడుతోంది. దీంతో మరోవైపు ఈ ఉద్యోగాలపైనా ఆసక్తి పెరు గుతోంది.తొలి దశ సేవల్ని.. నోయిడా నుంచే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. విన్‌ఫాస్ట్ క్యాబ్ సర్వీస్ బుకింగ్ కోసం.. తన గ్రీన్ అండ్ స్మార్ట్ మొబిలిటీ ( సంస్థ యాప్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. ఈ జీఎస్ఎం సంస్థ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలతోనే కార్యకలాపాల్ని నిర్వహించనుంది. లైమో గ్రీన్ అనే ప్రీమియం ఎలక్ట్రిక్ ఓఖఎ ఇందులో కీలకంగా ఉంది. 3 వరుసల సీట్లతో ఉండే.. ఈ వెహికిల్ ప్రీమియం క్యాబ్ సెగ్మెంట్‌ను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.టెస్టింగ్ సమయంలో భారత రోడ్లపై ఈ వాహనం ఇప్పటికే దర్శనం ఇచ్చింది. విన్‌ఫాస్ట్ ఎఈ 5 ఎలక్ట్రిక్ క్రాసోవర్ కూడా క్యాబ్ సర్వీసుల్లో భాగం అవుతుందని భావిస్తున్నారు. ఇక్కడ విన్‌ఫాస్ట్ క్యాబ్ సర్వీసుల్లో కొత్త వ్యూహం రచిస్తోంది. వాహనాల తయారీ నుంచి క్యాబ్ సర్వీస్ వరకు మొత్తం నియంత్రణ వారి చేతుల్లోనే ఉండనుంది. ఇతర డ్రైవర్లు లేదా థర్డ్ పార్టీ యాప్స్‌పై ఆధారపడకుండా విన్‌ఫాస్ట్ వాహనాలనే.. వీరు నియమించిన డ్రైవర్లతోనే కార్యకలాపాలు నిర్వ హించనుంది.ఇటీవల బ్లూస్మార్ట్ క్యాబ్ సర్వీసులు నిలిచిపోవడంతో ఎలక్ట్రిక్ క్యాబ్ మార్కెట్లో ఏర్పడిన ఖాళీని.. భర్తీ చేయాలని విన్‌ఫాస్ట్ చూస్తోంది. భారత్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీకి కేంద్రం ప్రోత్సాహకాలు అందిస్తుంది ఈ క్రమంలోనే తమిళనాడులో తయారీ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్న సంస్థ.. ఇప్పుడు క్యాబ్ సర్వీసులతో నేరుగా వినియోగదారుల మార్కెట్లోకి ఎంట్రీ ఇస్తోంది.

## 'పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ వారధులుగా మారాలి'

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్**



జూలూరుపాడు: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణ వారధులుగా మారి ప్రజల్లో అవగాహన పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి (ఋూ) బి.సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో '99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమం'నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపకొల్లు నందు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ?ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూమిని, ప్రకృతిని కాపాడుకోవడానికి పర్యావరణ స్పృహ ఎంతో అవసరమని, రాబోయే తరాల భవిష్యత్ నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఆయన పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడానికి అద్భుతమైన వేదికలని, కాబట్టి విద్యార్థులు అత్యధిక సంఖ్యలో వీటిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.జుమ్కీ లాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.మీరా సాహెబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'నెస్లే' ఉత్పత్తులు వెనక్కి

## శిశు పౌష్టికాహార ప్రోడక్ట్స్‌లో హానికర పదార్థాలు ఉండొచ్చన్న అనుమానంతోనే..

## తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించిన కంపెనీ

జెనీవా : ప్రముఖ ఆహార–పానీయాల సంస్థ నెస్లే కీలక నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీకి చెందిన కొన్ని శిశుపౌష్టికాహార ఉత్పత్తుల్లో హానికర పదార్థాలు ఉండొచ్చని గుర్తించిన నేపథ్యంలో వాటిని ప్రపంచ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకుంది. మొత్తం 37 దేశాల నుంచి వీటిని వెనక్కి రప్పిస్తున్నది. అయితే ఈ జాబితాలో భారత్ పేరు లేదు. ఈ మేరకు నెస్లే ఒక ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రకారం.. ఎస్‌ఎంఏ ఇన్ఫాంట్ ఫార్ములా, ఫాలో–ఆన్ ఫార్ములాలోని కొన్ని బ్యాచ్‌లు శిశువులకు సురక్షితం కావు. ఈ ఉత్పత్తుల్లో సెర్యూలైడ్ అనే హానికరమైన టాక్సిన్ ఉండే అవకాశమున్నదని గుర్తించడంతో ఈ రీకాల్‌ను ప్రారంభించామని వివరించింది. ఈ సమాచారాన్ని నెస్లే తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. సెర్యూలైడ్‌కు గురైతే వికారం, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు కలగవచ్చని కొన్ని నివేదికలు చెప్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ ఉత్పత్తులు వాడిన వినియోగదారుల్లో ఎలాంటి ప్రతికూల ప్రభావాలూ నమోదు కాలేదని నెస్లే స్పష్టం చేసింది. ఇది కేవలం ముందస్తు జాగ్రత్త చర్యగా తీసుకున్న నిర్ణయమని వివరించింది. కాగా నెస్లే తాజా రీకాల్‌తో దాదాపు 10 ఫ్యాక్టరీల్లో తయారైన 800కు పైగా ఉత్పత్తులను ప్రభావితం చేస్తోంది.

# తిరిగి రష్యా చమురు కొనుగోలు చేయనున్న రిలయన్స్...



ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కాంప్లెక్స్‌ను నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ మళ్లీ రష్యా చమురు కొనుగోళ్లను ప్రారంభిం చ నుంది. కంపెనీకి చెందిన జామ్‌నగర్‌లోని కాంప్లెక్స్ తిరిగి ఫిబ్రవరి నుంచి రోజుకు 1,50,000 బ్యారెళ్ల రష్యా చమురును కొనుగోలు చేయనుందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. గతే డాది అక్టోబర్‌లో రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్ నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిం దే. దీంతో రిలయన్స్ ఈ కంపెనీలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందా ల కింద కొనుగోలు చేయడం కష్టంగా మారింది. రిలయన్స్ ఎగుమతులు, చెల్లింపులు, గ్లోబల్ వ్యాపారంలో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. దీంతో డిసెంబర్ తర్వాత రిలయన్స్ రష్యా చమురు కొనుగోలు చేయడం నిలిపేసింది. తాజాగా రిలయన్స్ అమెరికా ఆంక్షల కింద లేని రష్యా కంపెనీల నుంచి ముడిచమురు కొనుగోలు చేయనున్నట్టు చెబుతోంది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా వివరాలను వెల్లడించాల్సి ఉంది. గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో రిలయన్స్ ఈ కంపెనీలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందాల కింద కొనుగోలు చేయడం కష్టంగా మారింది.

# విమాన తయారీలోకి అదానీ గ్రూప్!



బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్, మనదేశంలో విమానాల రూపకల్పనకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకవసరమైన తుది అసెంబ్లీ లైన్ ఏర్పాటు చేయడం కోసం, అదానీ గ్రూప్‌తో ఎంబ్రాయర్, ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.

భారత విమాన రంగంలోని భారీ అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం ఎంబ్రాయర్ గత అక్టోబరులో దిల్లీలో తన కార్యాలయాన్ని నెలకొల్పింది. ఎంబ్రాయర్‌తో ఒప్పందం ద్వారా భారత్‌లో విమానాల తయారీ రంగంలోకి అదానీ గ్రూప్ అడుగుపెట్టినట్లయింది. ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) ఏర్పాటు నిమిత్తం ఎంబ్రాయర్‌తో ఇటీవలే అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదానీ, ఎంబ్రాయర్‌ల నుంచి ఈ విషయంపై అధికారిక స్పందన రాలేదు.

'విమానయాన రంగంలో అతితక్కువ ప్రతిఫలం లభించే మార్కెట్లలో భారత్ ఒకటి. ఇక్కడ నిర్వహణ ఖర్చులు ఎంత తక్కువగా ఉండి, అంత ఎక్కువమందిని చేరవేయగలిగితేనే మనుగడ ఉంటుంది. 146 మంది ప్రయాణించేందుకు అనువైన తమ ఈ195–ఈ2 విమానం ఈ విపణికి ఎంతో అనువైనద'ని ఎంబ్రాయర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాల్ విలరాన్ తెలిపారు.

# భారత్ నిర్మాణంలో పదేండ్ల ప్రస్థానం!

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఓ మైలురాయిగా నిలిచిన ఫోన్‌పే ఆవిష్కరణకుదశాబ్దం పూర్తయింది,ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌లో అడుగుపెట్టిపదేళ్లు పూర్తయిన సందర్భంగా ఫోన్‌పే ఇటీవల దశాబ్ది వేడుకలను నిర్వహించింది. దశాబ్దం పాటు పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి, లక్షలాది మందికి ఆర్థిక సేవలను చేరువ చేయడానికి, భారతదేశంలో డబ్బుతో లావాదేవీలు చేసే, డబ్బును నిర్వహించే విధానంలో మార్పును తీసుకురావడానికి సూచికగా ఈ మైలురాయి నిలుస్తుంది. 2025లో, ఫోన్‌పేలోరిజిస్టర్ అయిన యూజర్ల సంఖ్య 60 కోట్లు దాటడంతో ఫోన్‌పే ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది, ఇది భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలవడంలో ఫోన్‌పే పాత్రను మరింత పటిష్టం చేసింది. ఈ సంవత్సరం, విశ్వసనీయమైన కాంటాక్ట్‌ల కు డెలిగేటెడ్ పేమెంట్లు (పేమెంట్ చేసే అనుమతిని సెకండరీ యూజ ర్‌కు ప్రైమరీ యూజర్ ఇవ్వడం) చేసే అవకాశాన్ని కల్పించే జఖఎ సర్కిల్‌తో పాటు, మోసపూరిత లావాదేవీల నుండి లక్షలాది మందికి భద్రత కల్పించడానికి రూపొందించిన సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ అయిన ఫోన్‌పేప్రొటెక్ట్ వంటి ఫీచర్లను తీసుకురావడం ద్వారా యూజర్ నమ్మకా న్ని పెంచడం, యాక్సెస్ చేయగలిగే సర్వీస్‌లను విస్తరించడంపై దృష్టి సారించింది.మర్చంట్ ఎకోసిస్టమ్‌ను మరింత శక్తిమంతం చేయడం కోసం, మేడ్–ఇన్–ఇండియాస్మార్ట్‌స్పీకర్, స్మార్ట్‌పాడ్‌లను ఫోన్‌పే ప్రవేశపెట్టింది, ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో దేశవ్యాప్తంగా ఉన్న బిజినెస్‌ల చేరికను ప్రోత్సహించింది. నాఎఆఃఎతో ఫోన్‌పే కుదుర్చుకున్న భాగస్వా మ్యంలో భాగంగా తీసుకొచ్చినఉద్యమ్ అసిస్ట్ అనే కార్యక్రమంతో, వారి అధికారిక క్రెడిట్ యాక్సెస్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఓూఓఇలకు డిజిటల్–ఫస్ట్ ఇంటిగ్రేషన్‌ను మొదటగా అందించిన సంస్థలలో ఒక కంపెనీగా నిలిచింది. వీటికి తోడు, భారతదేశంలో ఆర్థిక భద్రత లేని ప్రజల (మిస్సింగ్ మిడిల్) కోసం హోమ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి అందరికీ కావాల్సిన సంరక్షణను, సరసమైన ధరకే అందుబాటులోకి తీసుకొచ్చి, వినియోగదారులకు అందించే ప్రోడక్ట్‌లను ఫోన్‌పే విస్తరించింది,

అదే సమయంలో మ్యూచువల్ ఫండ్‌లపై లోన్ వంటి వినూత్న లెండింగ్ సొల్యూషన్ల ద్వారా లిక్విడిటీని అన్‌లాక్ చేసింది, కీలకమైన ఆర్థిక సర్వీస్‌లు కోట్లాది మందికి అందుబాటులో ఉండేలా చూసుకుంటోంది.ఫోన్‌పే వ్యవస్థాపకుడు, సీఈఓ సమీర్ నిగమ్ ఈ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ, "మా పదేళ్ల ప్రయాణంలో అత్యంత ఉత్తేజకరమైన విషయం ఏమిటంటే, మేము ఇంత దూరం వచ్చినా కూడా, శిఖరాగ్రం ఇంకా మాకు కనిపించడం లేదు. అది ఎంత ఎత్తులో ఉందో, ఎంత విస్తరించి ఉందో కూడా మాకు తెలియదు,

కాకపోతే అలా తెలియకపోవడం వల్లనే ఈ ప్రయాణం ఉత్సాహభరితంగా మారుతోంది. తమ రంగంలో అత్యుత్తమంగా రాణించడానికి ప్రతిరోజూ కృషి చేస్తున్న వేలాది మంది ఉత్సాహవంతులైన, పట్టుదల కలిగిన వ్యక్తులతో సాగిస్తున్న ఈ ప్రయాణం ఎప్పటిలాగే అర్థవంతంగా, ఉత్తేజకరంగా కొనసాగుతుంది" అని అన్నారు. ఫోన్‌పే వ్యవస్థాపకుడు, ఊూ రాహుల్ చారి మాట్లాడుతూ, "ఫోన్‌పేలో మేము సాగించిన నిర్మాణం గురించి చాలా గర్వంగా ఉంది. పరిశ్రమతో పాటు, విస్తారమైన ఎకోసిస్టమ్ నుండి లభించిన ఆదరవు, మద్దతు మాలో అణకువను నింపాయి. ఈ ప్రయాణం నుండి నేర్చుకోవాల్సిన శాశ్వతమైన పాఠం ఏదైనా ఉందంటే, అది ప్రజలు వాస్తవంగా నమ్మే దాన్ని నిర్మించడమే, ఎందుకంటే తీవ్రమైన ఉత్సాహం మాత్రమే ఒక ఆలోచనను ప్రభావం చూపే శక్తిగా మలచగలదు" అని అన్నారు.

# 5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్‌ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్‌లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఈ తరుణంలో త్వరలో జరగబోయే వేలంలో ఎకరం ఎంత పలుకుతుంది అనేది ఆసక్తిగా మారింది.మూసాపేటలో 14 ఎకరాలు, బంజారాహిల్స్‌లో 8.37 ఎకరాలు, కొండాపూర్‌లో 20 ఎకరాల వేలం వేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములు వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలనిలని ప్రభుత్వం భావించింది. అయితే భూములు వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది.బంజారా హిల్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి.

దీంతో కొంద ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్‌లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరాలను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు హెచ్‌ఎండీఏ కసరత్తు చేస్తోంది.మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్‌లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది.

మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలనుకునే సంస్థలకు భూములు దొరకడం కష్టంగా మారింది. ప్రైవేటు స్థలాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నా.. విక్రయించడానికి యజమానులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో గతంలో టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏలు వేలం వేసిన భూములకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో కూడా అలాంటి రెస్పాన్స్ వచ్చి.. రూ. 5 వేల కోట్ల టార్గెట్ చేరుకుంటామని ప్రభుత్వం భావిస్తోంది.

# 3 నగరాల్లో ఫుడ్ స్ట్రీట్స్..

వరంగల్ : తెలంగాణలోని హన్మకొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ నగరాల ప్రజలకు గుడ్ న్యూస్. సాయంత్రం కుటుంబంతో కలిసి స్ట్రీట్ ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఈ మూడు నగరాల్లో త్వరలోనే హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం స్థలాల అన్వేషణ పూర్తి కాగా.. త్వరలోనే మిగతా ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఫుడ్ స్ట్రీట్లలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని భావించే వారు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. చాలా మందికి స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టం. సాయంత్రం అయితే చాలు బజ్జీలు, పునుగులు, పానీపూరీ.. ఇలా ఏదో ఒకటి లాగించకపోతే మనసు ఊరుకోదు. అయితే వాటిని తయారు చేయడానికి ఎలాంటి పదార్థాలు వాడుతున్నారు? వాటిని విక్రయించే ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయో లేవో అనే భయం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు హైజనిక్ స్ట్రీట్ ఫుడ్ అందేలా చూడటం కోసం కేంద్రం ప్రభుత్వం కీలక ప్రయత్నం చేస్తోంది. దేశవ్యాప్తంగా 100 హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 86 సెంటర్లకు అనుమతులు ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఒక్కో సెంటర్ కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తోందిఈ క్రమంలోనే తెలంగాణలోని హనుమకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో హెల్తీ అండ్ హైజనిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను సైతం గుర్తించారు. సామాన్య ప్రజలు ఆహారం క్వాలిటీ గురించి, అందులో వాడిన పదార్థాల గురించి ఎలాంటి భయం లేకుండా.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఫుడ్ స్ట్రీట్స్ ఉంటాయి. దుమ్ము ధూళితో ఇబ్బంది లేకుండా చూడటం కోసం, సులభంగా శుభ్రం చేసేందుకు వీలుగా ఫుడ్ స్ట్రీట్స్ ప్రాంగణం మొత్తం టైల్స్ వేస్తారు. రాత్రి టైంలో



ఆకర్షణీయమైన లైటింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నారు.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే ఫుడ్ స్ట్రీట్స్‌లో స్టాల్స్ కేటాయిస్తారు. ఈజూాంఎ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తారు. ఆహార పదార్థాలను ఎలా జాగ్రత్తపర్చాలి, పరిశుభ్రంగా ఎలాఉండాలనే విషయమై వెండర్లకు ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. ఈ స్టాల్స్‌లో వంట చేసే వారు, ఆహారాన్ని అందించేవారు తప్పనిసరిగా చేతులకు గ్లోవ్స్ పెట్టుకోవాలి. వెంట్రుకలు ఆహారంలో పడకుండా తలకు ఆప్రాన్ పెట్టుకోవాలి. గోర్లుపెంచుకోవడం, వేళ్లకుఉంగరాలు పెట్టుకోవడం కుదరదు. పొగాకు నమలడం, సిగరెట్లు, బీడీలు కాల్చడం నిషేధం. ఆహార పదార్థాల తయారీకి వాడే ముడిసరుకులతోపాటు, ఫుడ్ ఐటెమ్స్ క్వాలిటీని ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తారు.అంతే కాదు ఈ ఫుడ్ స్ట్రీట్స్‌లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి కస్టమర్లు తాగడానికి శుద్ధ జలాన్నిఅందిస్తారు. చేతులు శుభ్రం చేసుకోవడానికి ప్రత్యేకంగా వాష్ ఏరియాలు ఉంటాయి. ఫ్యామిలీతో సరదాగా టైం గడుపుతూ, ఫుడ్‌ను ఎంజాయ్ చేయడం కోసం బెంచీలను ఏర్పాటు చేస్తారు.


# సంపన్నుల సంపద భయం!

'సంపద ఒక వైపు కేంద్రీకృతమయ్యే కొద్దీ మరోవైపు పేదరికం, అభద్రత, పేదరికం పెరుగుతాయి. ఈ ప్రక్రియ కార్మిక వర్గంలో అశాంతి, ఆగ్రహం, విప్లవ చైతన్యాన్ని పెంచుతుంది' కొన్ని వందల సంవత్సరాల క్రితం కారల్ మార్క్స్ చెప్పిన మాట ఇది! సరళీకరణ ఆర్థిక విధానల ఫలితంగా మన దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రస్తుతం పెరుగుతున్న అంతరాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.శతకోటీశ్వరుల సంపద అనూహ్యంగా పెరుగు తుండగా, సామాన్యుల రోజువారీ జీవనం కూడా కష్టమవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. ఈ పరిస్థితి సంపన్నుల్లో సైతం ఆందోళనకు దారి తీస్తోందా? కార్మికవర్గం జీవన భద్రతను కూడా కోల్పోతే తిరుగుబాటు అనివార్యమన్న మార్క్స్ చెప్పిన మాట వారిని భయపెడు తోందా? దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైన కొందరు శతకోటీశ్వర్లు తమపై తక్షణమే సంపద పన్ను విధించాలం టూ వివిధ దేశాల ప్రభుత్వాలను కోరుతూ విడుదల చేసిన బహిరంగ లేఖ ఇటువంటి అనుమానాలనే కలిగిస్తోంది. 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 400 మంది సంపన్నులు ఆ లేఖపై సంతకాలు చేశారు. అంతటితో ఆగకుండా 'టైమ్‌టు విన్ 'పేరిట ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శతకోటీశ్వరు లను సంతకాలు చేయాలని కోరుతున్నారు.

# లోక్‌పాల్ తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట..!

అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం.. అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవస్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ నేతలఅవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది.

# నలుపును పోగొట్టాలంటే..



అందాన్ని కాపాడుకోవడానికి.. ముఖంపైనే ఎక్కువ శ్రద్ధ పెడుతుంటారు. ఇతర శరీర భాగాలపై నిర్లక్ష్యం చూపుతుంటారు. ముఖ్యంగా, చర్మం మందంగా ఉండే మోచేతులు, మోకాళ్లను మరీ అశ్రద్ధ చేస్తుంటారు. దాంతో ఆయా భాగాలు నల్లగా మారిపోయి.. అందవిహీనంగా కనిపిస్తుంటారు. కాస్త శ్రద్ధ పెడితే.. మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లదనాన్ని పోగొట్టుకోవచ్చని బ్యుటీషియన్లు చెబుతున్నారు. నిమ్మకాయ సహజసిద్ధమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి.. చర్మంలోని మృత కణాలను సమర్థంగా తొలగిస్తుంది.

చర్మం రంగునూ మెరుగుపరుస్తుంది. నిమ్మకాయ ముక్కలతో మోచేతులు, మోకాళ్లపై రుద్దితే.. మంచి ఫలితం కనిపిస్తుంది. చర్మం రంగును మెరిపించడంలో పెరుగు ముందుంటుంది. ఇందులో లభించే లాక్టిక్ యాసిడ్.. చర్మాన్ని తేమగా ఉంచుతుంది. మోచేతులు, మోకాళ్లపై పెరుగును అప్లయి చేయాలి. 15-20 నిమిషాలపాటు అలాగే వదిలేసి.. గోరు వెచ్చని నీటితో కడిగేయాలి.కొబ్బరి నూనెలో విటమిన్-ఇ పుష్కలంగా లభిస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచడంలో, నలుపును వదిలించడంలో ఇది ముందుంటుంది. వారానికి రెండుమూడు సార్లయినా.. మోచేతులు, మోకాళ్లపై కొబ్బరి నూనెతో సున్నితంగా మర్దనా చేసుకోవాలి. రెగ్యులర్‌గా చేస్తే.. ఆయా భాగాల్లోని నలుపు తొలగిపోతుంది.బంగాళాదుంప ముక్కతో మోచేతులు, మోకాళ్లపై 5 నిమిషాల పాటు బాగా రుద్దుకోవాలి. ఆ తర్వాత నీటితో కడిగితే.. మంచి ఫలితం కనిపిస్తుంది.

## గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..

# సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**తేనె..:** గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

**హెర్బల్ టీలు..:** గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి.ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలుఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగాపనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడాగొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**పుదీనా ఆకులు..:** పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది.

మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగ వచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది.

# దానిమ్మ పండ్లను తిన్న తరువాత తొక్కను పడేయకండి..

## వాటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!



దానిమ్మ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో దర్శనమిస్తుంటాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. దానిమ్మ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరు జ్యూస్ తాగేందుకు ఇష్టం చూపిస్తారు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మనకు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసే శక్తి దానిమ్మ పండ్లకు ఉంటుంది. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా తొక్కను ఎండబెట్టి పొడి చేసి దాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఇలా దానిమ్మ తొక్కను వాడితే ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కలతో పలు చిట్కాలను పాటించడం వల్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు.

**వాపులు, నొప్పులకు..:** దానిమ్మ తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ గింజల కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు దాని తొక్కలోనే ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గత వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.దానిమ్మ పండు తొక్కలోబయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. శరీరంలోని నొప్పులు తగ్గిపోతాయి.కండరాల నొప్పులనుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..:** దానిమ్మ పండు తొక్కలో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఈ తొక్కలో టానిన్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి పేగులు, జీర్ణాశయం గోడల మ్యూకస్ పొరను రక్షిస్తాయి. దీంతో విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణశక్తిని మెరుగు పరుస్తుంది. దానిమ్మ పండు తొక్కలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ సమస్యకు..:** షుగర్ వ్యాధి ఉన్నవారు దానిమ్మ పండు తొక్కలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. ఈ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నీళ్లను సేవిస్తుంటే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ తగ్గుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, దగ్గు, జలుబు వంటి బారిన పడిన వారు దానిమ్మ పండు తొక్క నీళ్లను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఇలా దానిమ్మ పండు తొక్క వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?



ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేస్తున్నారా? అయితే, మీ మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదట. 'అల్పాహారం-మానసిక ఆరోగ్యం'పై చేసిన ఓ సర్వే.. ఈ విషయాలను వెల్లడిస్తున్నది. 'హాంకాంగ్ యూత్ ఎపిడెమియోలాజికల్ స్టడీ ఆఫ్ మెంటల్ హెల్త్' పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం 15 నుంచి 24 ఏళ్ల వయసుగల 3,154 మందిని ఎంపిక చేశారు. వీరి రోజూవారి ఆహార అలవాట్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ఏదో ఒకటి తిన్నవారితో పోలిస్తే.. అల్పాహారం దాటవేసినవారు ఎక్కువ ఉద్రేకంతో, ఆందోళనతో, నిరాశతో కనిపించినట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న వారిలో 85% మంది ప్రతిరోజూ లేదా అడపాదడపా ఏదో ఒక అల్పాహారం తీసుకున్నారు.

మిగిలిన 15% మంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా దాటవేశారు. ఈ సందర్భంగా అల్పాహారం తీసుకోని వారిలో శ్రద్ధ తగ్గిపోవడం, స్వీయ నియంత్రణను కోల్పోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు అధ్యయనకారులు చెబుతున్నారు. ఇక అల్పాహారం దాటవేసేవారు తక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారని, పేలవమైన పనితీరును కనబర్చినట్లు గుర్తించారు. ఉద్యోగాలలోనూ తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారని నివేదించారు. బ్రేక్‌ఫాస్ట్‌ను దాటవేయడం వల్ల మధ్యాహ్నం వరకే నిస్సత్తువ ఆవహిస్తుందనీ, దాంతో దేనిమీదా శ్రద్ధ పుట్టదని చెబుతున్నారు.అందుకే, ఏ రకమైన ఆహారం, ఎంత పరిమాణంలో తింటారనే విషయాలతో సంబంధం లేకుండా.. ఉదయంపూట ఏదో ఒకటి తినడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక అల్పాహారం వల్ల మానసిక ఆరోగ్య ప్రయోజనాలతోపాటు శారీరక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత.. మధ్యాహ్నంపూట తక్కువ కేలరీలు తీసుకుంటారు. దాంతో బరువు అదుపులో ఉంటుంది. రక్తంలోనూ చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

## రోజూ గుప్పెడు నలుపు రంగు కిస్మిస్‌లను ఎందుకంటే..?

# నీటిలో నానబెట్టి తినాలి..



కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి. కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకా లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

రక్తహీనత సమస్యకు..: నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది.

ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుం ది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

ఎముకల ఆరోగ్యానికి..: నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో

పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఉండే రెస్వెరెట్రాల్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..: నలుపు రంగు కిస్మిస్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఈ కిస్మిస్‌లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి.

దీంతో తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఈ కిస్మిస్‌లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా నలుపు రంగు కిస్మిస్‌లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ నీటిలో నానబెట్టి తింటే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# వాదన కావొద్దు వివాదం



ఆలుమగల మధ్య అలకలు అందమే! వాదోపవాదాలూ.. గిల్లికజ్జాలూ సర్వ సాధారణమే! ఇలా.. గొడవలకు దారితీయని అభిప్రాయబేధాలు మంచివేనట. అవి.. భార్యభర్తల నడుమ బంధాన్ని మరింత బలపరుస్తాయట. అయితే.. ఆ మనస్పర్థలను టీ కప్పులో తుఫానులా తేలిపోనివ్వాలి. నివురు గప్పిన నిప్పులా దాచేస్తే.. అసలుకే మోసం వస్తుంది. ఎంత అన్యోన్యంగా జీవిస్తున్నా.. దంపతులన్నాక ఏదో ఒక విషయంలో మాట పట్టింపులు వస్తుంటాయి. వాదోపవాదాలు, చిన్నచిన్న గొడవలు పడుతుంటారు. అయితే, కొందరు ఇలాంటి గొడవలను మొగ్గలోనే తుంచేసి అనుబంధాలను బలపర్చుకుంటారు. కొందరు మాత్రం.. పెద్దవిగా చేసి బంధాన్ని తెంచేసుకుంటారు. 'ది హెల్దీ మ్యారేజ్' డేటా ప్రకారం.. సగటున ప్రతి జంటా నెలకు రెండుమూడు సార్లు గొడవలు పడుతుంటాయట. వీటిలో చాలావరకు.. ముదరకుండా చూసుకుంటూ, అన్యోన్యంగా ఉంటున్నారు. అందుకే, భార్యభర్తల నడుమ తలెత్తే వివాదాలు పరిమితిలోనే ఉండాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. అప్పుడే.. అపార్థాలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.

వాదనకూ, గొడవకూ మధ్య తేడాలను గుర్తించాలి. వాదనలో.. ఏదో ఒక నిర్దిష్ట సమస్యపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. దానిపైనే వాడీవేడీగా చర్చించుకుంటారు. ఒకరు చెప్పేది మరొకరు వింటారు. రాజీపడటం, క్షమాపణలు, వాదనలకు పరిష్కార ప్రయత్నాలూ కనిపిస్తాయి. అదే.. గొడవ పడేవారిలో ఒకరిపై ఒకరికి ప్రతికూల భావనలు ఏర్పడతాయి. అది ఇద్దరి మధ్యా దూరం పెంచుతుంది. మనసు విరిగిపోయేలా చేస్తుంది. చిన్నచిన్న అభిప్రాయభేదాల వల్ల భాగస్వామి ఇష్టాయిష్టాలు తెలుస్తాయి. అందుకు తగ్గట్టుగా నడుచుకునేందుకు అవకాశం దొరుకుతుంది. అంతేకాకుండా.. వాదనలతోనే ముగిస్తే, రాబోయే రోజుల్లో పెద్ద గొడవలు జరగకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన వాదనలు బంధాన్ని, సాన్నిహిత్యాన్ని మరింతగా పెంచుతాయి.

చిన్న మాటే.. పెద్దపెద్ద గొడవలకు నాంది పలుకుతుంది. కాబట్టి, భాగస్వామితో వాదించేటప్పుడు భాషను అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే.. వాదన వివాదానికి దారితీస్తుంది. పరిస్థితి సంక్లిష్టంగా మారుతుందని గుర్తించుకోండి.

కొందరు పాత విషయాలను మనసులోనే పెట్టుకుంటారు. సందర్భం దొరికితే చాలు పాత సంగతులు తోడుతారు. వాటినే తమ అస్త్రాలుగా మలుచుకొని.. భాగస్వామిపై ఎదురుదాడికి దిగుతారు. దాంతో గొడవలు తీవ్రరూపం దాలుస్తాయి. కాబట్టి, మీ తాజా వాదన దేనిగురించో.. దానిపైనే నిలబడండి. పాత విషయాలను ఎట్టి పరిస్థితిలోనూ చిన్నచిన్న వివాదాల్లోకి లాగకండి.

# ఆర్థిక ఆయుధంగా ఇరాన్



న్యూఢిల్లీ, : ఇరాన్?అమెరికా మధ్య ఉద్రిక్తతలు హోర్మూజ్ జలసంధిని కేంద్రంగా మరింత తీవ్రస్థితి చేరాయి. చర్చలు విఫలమై, ఇరాన్ జలసంధిపై కఠిన నియంత్రణలు ప్రకటించింది. ప్రపంచ చమురు సరఫరా దీనిపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్థరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్ శత్రుదేశా లకు షాక్ ఇచ్చేలా కొత్త చట్టం రూపొందిస్తోంది.ఇరాన్ సంయుక్త సైనిక ఆదేశాలు జలసంధిని తమ పూర్తి నియంత్రణలో ఉంచుతూ, అమెరికా దిగ్బంధనాలు ఉన్నంతకాలం రవాణాను అడ్డుకుంటామని ప్రకటించాయి. గత 50 రోజుల్లో ఆంక్షలు విధించి, ఇటీవల తెరిచినా మళ్లీ మూసివేశారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు ఇది కీల యం. తాజా నిర్ణయంతో చమురు రవాణాకు బ్రేక్ పడింది. పార్లమెంటరీ సివిల్ ఇంజనీరింగ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రెజాయ్ కూచీ ప్రకటించిన ముసాయిదా తుది దశలో ఉంది. ఇజ్రాయెల్ సంబంధ నౌకలపై పూర్తి నిషేధం ఉంటుంది. హర్మూజ్ దాటాలంటే జాతీయ భద్రతా మండలి అనుమతి తీసుకోవాలి. యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించకపోతే ప్రయాణానికి అనుమతి ఇవ్వరు. రవాణా రుసుము ఇరాన్ కరెన్సీలో మాత్రమే చెల్లించాలి. భద్రత 'ఉచితం కాదు' అని ఉపాధ్యక్షుడు మహ్మద్ రెజా ఆరిఫ్ హెచ్చరించారు. ఇరాన్ నిర్ణయంతో చమురు ధరలు 100-120 డాలర్ల వరకు రికార్డు స్థాయిలు చేరాయి. హర్మూజ్ మూసివేతతో 20 శాతానికిపైగా పెరిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల నుంచి 40 శాతంపైగా చమురు దిగుమతి చేసుకునే భారత్ ఇప్పుడు ఆఫ్రికా, రష్యా నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుటటోంది. మరోవైపు పెట్రోల్?డీజిల్ ధరలు 15?90 శాతం పెరిగాయి. చైనా, యూరప్‌లో కూడా ఇంధన కొరత పెరుగుతోంది. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడి ఉన్న భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశతాకు తాయి.ఇరాన్ ప్రతీకార వ్యూహం ఆర్థిక ఆయుధంగా మారింది. చర్చలు ఆలస్యమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు. భారత్ వంటి దేశాలు వైవిధ్యమైన మూలాలపై దృష్టి పెట్టాలి.

## తెలంగాణలో పెరగనున్న..

# భూముల ధరలు



హైదరాబాద్, : తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. వ్యవసాయ భూముల విలువ గరిష్టంగా 300 శాతం పెరగనుండగా.. ఓఆర్ఆర్ పరిసరా ల్లోని ప్లాట్ల రేట్లు మూడింతలు కానున్నట్లు తెలిసింది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల ధరలను స్వల్పంగా పెంచి.. కమర్షియల్ స్పేస్ రేట్లను మాత్రం తగ్గించాలని ప్రతిపాదించారు. రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం అనంతరం ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాకుండా రియల్ రంగంలో పారదర్శకత రానుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగా నికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమ ల్లోకి వచ్చేఅవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువను సవరించడం ఇదే తొలిసారి కావడంతో రియల్‌ఎస్టేట్ రంగంలో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం.. వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్టంగా రెండు నుంచి మూడు రెట్లు పెరగనుంది. ప్రస్తుతం ఎకరాకు రూ. 6 లక్షలుగా ఉన్న విలువ రూ. 12 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా నగర శివార్లలోని కోర్‌అర్బన్ ప్రాంతాల్లో మార్కెట్‌విలువ బహిరంగ మార్కెట్ రేట్ల కంటే చాలా తక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎకరా విలువ ప్రభుత్వలెక్కల్లో రూ. 20లక్షలు ఉంటే.. బయట రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్లు పలుకుతోంది. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను ఏకంగా 300 శాతానికి పైగా పెంచి అసమానతలను తగ్గించాలని సర్కార్ భావిస్తోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతా లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతాల్లో భూములకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీనికి అనుగుణంగానే ఇక్కడి ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచను న్నారు. అలాగే అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువను కూడా స్వల్పంగా పెంచనున్నారు. ప్రస్తుతం ఎస్ఎఫ్‌టీకి రూ.2,200 ఉన్న ధరను రూ. 2,800 కు పెంచే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు పెరిగిన ప్పటికీ.. బ్లాక్ మనీ లావాదేవీలు తగ్గి పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.నివాస స్థలాల రేట్లు పెరుగుతున్నా, వాణిజ్య స్థలాల విషయంలో ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకు ంది.ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ స్పేస్ విలువను తగ్గించాలని ప్రతిపాదిం చారు. ఎస్ఎఫ్‌టీకి రూ.7 వేలుఉన్న విలువను రూ. 6,500 కి తగ్గించే అవకాశం ఉంది. దీనివల్ల కొత్త కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపుతాయని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

# జాతీయ పార్టీగా జనసేన

అనంతపురం, : జనసేన నాయకత్వం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమిపరంగా అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ.. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ విస్తరణ పై సరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కేరళలో ఆ పార్టీ విస్తరణ జరిగింది. ఆ రాష్ట్రంలో వివిధ పార్టీల్లోని 200 మంది నేతలు జనసేనలో చేరడంవిశేషం. జనసేన అగ్ర నేతలు నాగబాబు, రామ్ తాళ్లూరిల సమక్షంలో కేరళలో జనసేనలో చేరికలు పెరిగాయి. కేరళ నుంచి వచ్చిన వినతులు మేరకు పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగబాబు తో పాటు రామ్ తాల్లూరిలను అక్కడకు పంపించారు. అయితే కేరళలో పెద్ద ఎత్తున నేతలు జనసేనలో చేరడం ఇప్పుడు కొత్త ప్రచారానికి తెరతీసింది. ముున్ముందు జనసేన రాజకీయ ప్రయాణం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించనుందని అర్థమవుతోంది.పవన్ కళ్యాణ్‌ఎప్పుడు దూకుడు రాజకీయాలు చేయలేదు. జనసేన పరంగా దూకుడుగా అడుగులు వేయలేదు. ముందుగా ఏపీలో సిద్ధాంత పరంగా ముందుకు వెళ్లారు. సంప్రదాయ రాజకీయ పార్టీ మాదిరిగా అస్సలు వ్యవహరించలేదు. తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితేనే కొనసా గాలని కుండబద్దలు కొట్టారు నాయకులకు. భారతీయ జనతా పార్టీ మాదిరిగా సిద్ధాంత పరంగా జనసేనను నిలబెట్టాలని చూశారు. ఈ క్రమంలో హిందుత్వ వాదాన్ని, సనాతన ధర్మ పరిరక్షణ నినాదాన్ని అందుకున్నారు. దీని వెనుక లోతైన వ్యూహం ఉంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. కానీ బలమైన సిద్ధాం తాల నడుమ అవి కొనసాగుతున్నాయి. తమిళనాడులో ద్రవిడ సిద్ధాం తం పూర్తిగా రాజకీయ పార్టీలను కబలించింది. అటువంటి చోట సనాతన ధర్మం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి.. ఒక వర్గం ప్రజలను ఆకర్షించగలిగారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు అదే వ్యూహంతో దక్షిణాది రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఇప్పుడు కేరళలో అది వర్క్ అవుట్ అయ్యేలా కనిపిస్తోంది.పెద్ద ఎత్తున నేతల చేరిక.. తిరువనంతపురంలోజరిగిన జనసేన సమావేశంలో చాలామంది నేతలు ఆపార్టీలో చేరారు.ప్రధానంగా నేషనల్‌లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా, ఆల్ ఇండియా ముస్లిం లీగ్ పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, రాష్ట్రీయలోక్ దళ్, కాంగ్రెస్ పార్టీలనుంచి 200మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. అయితే ఈ ఉత్సాహం చూస్తుంటే మాత్రం తదుపరి లక్ష్యంగా కర్ణాటక పై దృష్టి పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది. క్రమేపి తమిళనాడుతో పాటు తెలంగాణలో కూడా పార్టీ విస్తరించి.. జాతీయ పార్టీగా అవతరించే దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పవన్ కళ్యాణ్ భావజాలం భాషలతో పాటు ప్రాంతాలకు అతీతంగా దేశస్థా యిలో ప్రజలను ఆకట్టుకుంటుందని జనసేన నాయకత్వం భావిస్తోంది.

# పోలవరంపై సందేహాలకు తెర..

## పూర్తి ఎత్తుతోనే నిర్మాణం



- పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై నెలకొన్న సందేహాలకు తెర
- గరిష్ఠ ఎత్తు 45.72 మీటర్లుగా పీపీఏ అధికారిక ప్రకటన
- కేంద్ర జలశక్తి కార్యదర్శి పర్యటన తర్వాత మారిన చిత్రం
- వచ్చే ఏడాది జూన్ నాటికి తొలి దశ పనులు పూర్తికి లక్ష్యం

పోలవరం: బహుళార్థ సాధక పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో నెలకొన్న సందేహాలకు తెరపడింది. ప్రాజెక్టును దాని పూర్తిస్థాయి ఎత్తయిన 45.72 మీటర్ల వద్దే నిర్మించనున్నట్లు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అధికారికంగా స్పష్టం చేసింది. దీంతో ప్రాజెక్టులో 194.60 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు మార్గం సుగమమైంది. పీపీఏ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపరచడంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టత వచ్చింది.ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు ప్రాజెక్టును సందర్శించిన తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయన పర్యటనకు ముందు, ప్రాజెక్టును తొలి దశలో 41.15 మీటర్లకే పరిమితం చేస్తారన్న సమాచారం పీపీఏ వెబ్‌సైట్‌లో ఉండేది. అయితే, కాంతారావు పర్యటన అనంతరం ఆ వివరాలను సవరించి, గరిష్ఠ నీటిమట్టం వివరాలను చేర్చారు. ప్రాజెక్టు రెండో దశకు అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు, భూసేకరణ, పునరావాసం వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వమే పర్యవేక్షిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీతో రెండో దశ పనులకు కేంద్రం సిద్ధమవుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మరోవైపు, ప్రాజెక్టు తొలిదశ పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని జల వనరుల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే స్పిల్‌వే నిర్మాణం పూర్తవగా, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే 10.13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, కృష్ణా బేసిన్‌కు 80 టీఎంసీల నీటి తరలింపు, తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి వంటి ప్రయోజనాలు చేకూరనున్నాయి.అయితే, రెండో దశ పనులు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనున్నాయి. రెండో దశ కోసం సుమారు 86,000 నిర్వాసిత కుటుంబాలను తరలించాల్సి ఉండగా, భూసేకరణ, పునరావాసానికి రూ.28,561 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా.

# గుంతల రోడ్లతో విసుగు..

## పోర్షే కారుపైనే సిమెంట్ కలిపిన యువకుడు..

బెంగళూరు: బెంగళూరు నగరంలోని గుంతల రోడ్లపై విసుగు చెందిన ఓ వ్యాపారవేత్త వినూత్నంగా తన నిరసన తెలియజేశాడు. అధికారులు పట్టించుకోకపోవడంతో తానే స్వయంగా రంగంలోకి దిగాడు. ఏకంగా తన ఖరీదైన పోర్షే కారు బానెట్‌పైనే సిమెంట్ మిశ్రమాన్ని కలిపి, రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అఖిల్ హేమాద్రి అనే వ్యాపారవేత్త తన ఎరుపు రంగు పోర్షే కారులో నిర్మాణ సామాగ్రితో దెబ్బతిన్న రోడ్డు వద్దకు చేరుకున్నాడు. ఆ తర్వాత, తన కారు బానెట్‌నే సిమెంట్ కలపడానికి ఒక ఉపరితలంగా వాడుకున్నాడు. విలాసవంతమైన కారును ఇలాంటి పనికి వాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. సిమెంట్ మిశ్రమాన్ని జాగ్రత్తగా తయారు చేసి, గుంతలో వేసి రోడ్డును బాగు చేయడానికి ప్రయత్నించాడు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది.ఓఖరీదైన స్పోర్ట్స్‌కారును రోడ్డు మరమ్మతు వంటి సాధా రణ పనికి ఉపయోగించడం చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తు న్నారు. బెంగుళూరు నగరంలో, ముఖ్యంగా వర్షాకాలం తర్వాత తరచూఎదురయ్యే గుంతల సమస్యపై ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తికి ఈ సంఘటన అద్దం పడుతోందని చాలామంది అభిప్రాయప డుతున్నారు. అఖిల్ చేసిన పని వింతగా ఉన్నా, ఒక ముఖ్యమైన సమస్యను వెలుగులోకి తెచ్చిందని ప్రశంసిస్తున్నారు.

## అప్పు ఇచ్చేందుకు నిరాకరణ..

### రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని హత్య చేసిన దంపతులు

న్యూఢిల్లీ: రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని దంపతులు అప్పు అడిగారు. ఆయన నిరాకరించడంతో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని హత్య చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 63 ఏళ్ల మాధో రామ్ రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగి. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడుతో కలిసి మందిర్ మార్గ్ ప్రాంతంలో నివసిస్తున్నాడు.కాగా, ఏప్రిల్ 19 ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఇంటి మొదటి అంతస్తులోని గదిలో కత్తి గాయాలతో మాధో రామ్ పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అతడ్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు మాధో రామ్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఫోరెన్సిక్ బృందం సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. అలాగే స్థానికుల నుంచి సమాచారాన్ని సేకరించారు. దీంతో భార్యాభర్తలైన ఆజాద్ అలియాస్ జాజు, అతడి భార్య రుబీనాను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కాగా, గోల్ మార్కెట్ ప్రాంతంలో నివసించే ఆజాద్ టైలర్‌గా పనిచేస్తున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆదివారం సాయంత్రం అప్పు కోసం మాధో రామ్‌ను అతడు కలిసినట్లు చెప్పారు. డబ్బు ఇచ్చేందుకు నిరాకరించడంతో వారి మధ్య వాగ్వాదం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆజాద్ కత్తితో మాధో రామ్‌ను పొడిచి పారిపోయినట్లు వివరించారు. అయితే ఆజాద్ భార్య రుబీనా సాక్ష్యాలను నాశనం చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. రక్తం మరకలు ఉన్న ఆజాద్ దుస్తులను ఆమె ఉతికిందని చెప్పారు. నేరాన్ని అంగీకరించిన నిందితులైన భార్యాభర్తలను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.





## వ్యక్తిగత దూషణల్లో నేతలు..

# ఇద్దరూ... ఇద్దరే

హైదరాబాద్, : దేశంలో మిగతా రాష్ట్రాలు వేరు.. తెలంగాణ వేరు. తెలంగాణ ఉత్తి పుణ్యానికి రాలేదు. బలిదానాల మీద.. ఆత్మ త్యాగాల మీద వచ్చింది. ఆశయాల సాధన మీద ఏర్పడింది. అందుకే తెలం గాణ అంటే ఒక పౌరుషం.. తెలంగాణ అంటే బలమైన ఆశయం. తెలంగాణ అంటే పిడికిలి బిగించిన నినాదం. సబ్బండవర్ణాలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు, నిరసనలు, మిలియన్ మార్చ్ లు, వంటా వార్పులు చేస్తేనే తెలంగాణ ఏర్పడింది. అతడు తెలంగాణలో నాయ కులు మాట్లాడుతున్న మాటలు చూస్తే జాలి కలుగుతుంది. తెలంగాణలో మర్యాదలు ఎక్కువ గా ఉంటాయి. వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగితే తిట్టే తిట్లు కూడా అదే స్థాయిలో ఉంటాయి. ఉద్య మాన్ని శంకించిన వారికి.. తెలంగాణ ప్రజల నుంచి ఎటువంటి తిట్లు ఎదురయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి సామాజిక ఐక్యత తెలంగాణ ప్రజల్లో నిండి ఉంది కాబట్టి స్వరాష్ట్ర సాధన సాధ్యమైంది. అంతటి గొప్ప విద్వత్తు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకులు మాట్లాడుతున్న మాటలు బాధ కలిగిస్తున్నాయి. ఇందుకేనా తెలంగాణ తెచ్చుకున్నది అనే ఆవేదనను వ్యక్తం చేస్తున్నాయిరాజకీయ నాయకులు అధికారం కోసం మాత్రమే పాకులాడుతారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి అనేది వట్టి మాటలు మాత్రమే. ఏదో రాజకీయ ప్రాపకం కోసం అభివృద్ధి చేసినట్టు.. సంక్షేమానికి పాటుపడినట్టు కలరింగ్ ఇస్తుంటారు. లేకపోతే 2014లో మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడింది. కెసిఆర్ దిగిపో యే నాటికి రెవెన్యూ లోటుకు దిగజారింది. రేవంత్ పరిపాలనలో కూడా అదే సన్నివేశం కొనసాగుతోంది.. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిషరీస్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది.దీనిని బట్టి తెలంగాణఆర్థిక పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ ఇలా కావడా నికి ముమ్మాటికి రాజకీయ నాయకులు కారణం. అధికారకాంక్ష.. స్వార్థం.. భారీగా వెనకేసుకో వడం వంటివాటి వల్ల తెలంగాణ సంపద మొత్తం రాజకీయ నాయ కుల జేబుల్లోకి చేరిపోయింది. మద్యం అమ్మకాలు గనుక లేకుంటే తెలంగాణలో ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. నిష్టూరంగా ఉన్నప్పటికీ ఇదే కఠిన నిజం. రాజకీయ నాయకుల వ్యవహార శైలి వల్ల తెలంగాణ పరువు పోతోంది అని చెప్పుకున్నాం కదా.. అది మరోసారి నిరూపితమైంది.. జగిత్యాల సభలో కేసీఆర్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఏం బీమారివచ్చింది? ఏ మాయ రోగం? లాగులు ఇడ్చి కొట్టాలే.. నన్ను ఏం చేస్తావ్ నా కొడకా..ఇటువంటి మాటలుమాట్లాడారు. వాస్తవానికి కెసిఆర్ నుంచి ఇంతకంటే గొప్పగా తెలంగాణ సమాజం ఆశించదు. కఠినంగా ఉన్నప్పటికీ ఇదే నిజం. కాకపోతే కెసిఆర్ గత సంభాషణలు ఉంటే ఆయన నోటి నుంచి వచ్చిన ఆణిముత్యాలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థం అవుతుంది.రేవంత్ రెడ్డి కూడా ఇందులో తక్కువ తినలేదు. భూపాలపల్లి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో జీవన్ రెడ్డిని గట్టిగానే తిట్టారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది.. జీవన్ రెడ్డి ఎందుకు మోసం చేశాడు.. అనే అంశాలపై రేవంత్ లోతుగానే మాట్లాడారు. కొన్ని సందర్భాలలో రేవంత్ రెడ్డి అదుపుతప్పారు. ఇక కెసిఆర్ ను కూడా అదే స్థాయిలో విమర్శించారు. కర్కోటకుడు అని సంబోధించారు. పాపాత్ముడు అంటూ మండిపడ్డారు.. కెసిఆర్ లాంటి ద్రోహిని వదిలిపెట్టే సవాల్ లేదని శపథం చేశారు.అటు రేవంత్ రెడ్డి, ఇటు కెసిఆర్ సీనియర్ నాయకులు. తిట్టుకుంటూనే రాజకీయమంటే అంతకు మించిన మూర్ఖత్వం ఉండదు. వ్యక్తిగత కోపాలు ఉంటే నేరుగా తేల్చుకోవాలి. అలాకాకుండా జనాన్ని ప్రభావితం చేసే విధంగా మాట్లాడటం ఎందుకు. రాజకీయాలు అంటే వ్యక్తిగత కక్షలకు వేదికలు కావు కదా.. విధానాలపరంగా నేతలను విమర్శించాలి. ఏవైనా తప్పులు చేస్తే ఎండగట్టాలి. అక్రమాలకు పాల్పడితే న్యాయస్థానాలకు ఈడ్చాలి. అలా కాకుండా ఇలా తిట్టుకో వడం.. వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ఎటువంటి రాజకీయాలకు నిదర్శనమో కెసిఆర్, రేవంత్ రెడ్డి చెప్పాలి. ఇటువంటి రాజకీయాల కోసం కాదు తెలంగాణ తెచ్చుకుంది.




# త్రిష కెరియర్ ను 'విశ్వంభర' పరిగెత్తిస్తుందా?



త్రిష .. దాదాపు పాతికేళ్ల కెరియర్ ను చూసిన నాయిక. తెలుగు .. తమిళ భాషల్లో స్టార్ డమ్ ను చూసిన బ్యూటీ. అలాంటి త్రిషకి ఆ మధ్య కాలంలో అవకాశాలు తగ్గుతూ వెళ్లాయి. ఆ సమయంలో ఆమె నాయికా ప్రధానమైన కథలను చేస్తూ వెళ్లింది. ఆ క్రమంలో 'రాంగీ' 'ది రోడ్' '96' వంటి సినిమాలు ఆమె కెరియర్ ను మరికాస్త ముందుకు నడిపించాయి. ఈ నేపథ్యంలోనే త్రిషను సినిమా ఫంక్షన్ కి సంబంధించిన ఒక వేదికపై చూసి అందరూ షాక్ అయ్యారు.


అందుకు కారణం గతంలో కంటే ఆమె ఇప్పుడు మరింత గ్లామరస్ గా ఉండటమే. త్రిష గురించి .. ఆమె గ్లామర్ గురించి సోషల్ మీడియాలో సందడి సాగింది. దాంతో ఆమెకి మళ్లీ పెద్ద బ్యానర్ల నుంచి .. సీనియర్ స్టార్స్ సినిమాల నుంచి కాల్స్ వెళ్లడం మొదలైంది. అలా ఆమె రజనీకాంత్ కమల్ వంటి సీనియర్ స్టార్స్ సరసన..విజయ్ – అజిత్ వంటి స్టార్స్ జోడీగా మెరిసింది. గ్లామర్ పరంగా త్రిష ఆ సినిమాలకి చాలా హెల్ప్ అయింది. కానీ ఆ సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడం ఆమె అభిమానులను నిరాశ పరిచింది. ఈ క్రమంలోనే తమిళంలో ఆమె సూర్య సినిమా 'కరుప్పు'లో నటిస్తోంది.

# పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ ట్రెండ్‌లోకి మరో బ్యూటీ!



ఈ మధ్యకాలంలో బాగా వార్తలలో నిలుస్తోన్న అంశం.. సెలబ్రిటీల 'పెయిడ్ సబ్‌స్క్రిప్షన్స్'. సోషల్ మీడియా అకౌంట్స్‌లో ఫాలోయర్స్‌ని పెంచుకుంటూ, వారికి అందాల ఎర వేస్తూ, సబ్‌స్క్రిప్షన్ వైపు నడిపించుకుంటున్నారు. కాస్త పేరున్న భామలందరూ ఇప్పుడీ బాటలోనే నడిచేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విష్ణు ప్రియ, అనన్య నాగళ్ల వంటి నటీమణులు ఈ పద్ధతి ద్వారా తమ సోషల్ మీడియా క్రేజ్‌ని, ఆదాయ మార్గంగా మార్చుకోగా.. ఇప్పుడు మరో సోషల్ మీడియా స్టార్ అషు రెడ్డి, కూడా అదే బాటలో పయనిస్తున్నారు. తాజాగా ఆమె కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో 'పెయిడ్ సబ్‌స్క్రిప్షన్స్' ట్రెండ్‌లోకి అడుగుపెట్టినట్లుగా చెబుతూ ఓ వీడియోను షేర్ చేశారు. ఇప్పుడా వీడియో వైరల్ అవుతోంది. నటిగా, బిగ్ బాస్ ఫేమ్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్న ఈ బ్యూటీ, తన ఫాలోయర్స్ కోసం నెలకు రూ. 399 రుసుముతో ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లుగా ఈ వీడియోలో నవ్వుతూ తెలుపుతున్నారు. ప్రస్తుతం ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు మిలియన్లకు పైగా ఫాలోయర్స్ ఉన్నారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ, తాజా ఫొటో షూట్స్‌తో సందడి చేసే అషు రెడ్డి, తన పాపులారిటీని క్యాష్ చేసుకునే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు. సబ్‌స్క్రిప్షన్ ఫీచర్‌ను లాంచ్ చేసిన ఒక్క రోజులోనే ఆమెకు దాదాపు 700 మందికి పైగా సబ్‌స్క్రైబర్లు చేరడం విశేషం. ఈ లెక్కన చూస్తే, కేవలం ఒక్క రోజులోనే దాదాపు రూ. 3 లక్షల ఆదాయాన్ని సునాయాసంగా అందుకున్నారని తెలుస్తోంది. రానున్న రోజుల్లో ఈ సబ్‌స్క్రైబర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే అమ్మడి పరువాల పవర్ అలాంటిది మరి.రామ్ గోపాల్ వర్మకే మతిపోగొట్టిన అందం అషు రెడ్డి సొంతం. అలాంటి భామ అందరికీ పరువాల విందు ఇస్తానంటే, పైకం చెల్లించకుండా ఉండగలరా? అందుకే, సబ్‌స్క్రైబర్ అయ్యేందుకు క్యూ కడుతున్నారు. తెలుగు సినిమాల్లో కొన్ని పాత్రలతో మెరిసినప్పటికీ, అషు రెడ్డికి సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ అసాధారణమని చెప్పొచ్చు. ముఖ్యంగా ఆమె షేర్ చేసే గ్లామరస్ ఫోటోషూట్స్, వీడియోలకు యూత్ నుండి భారీ స్థాయిలో ఆదరణ లభిస్తుంటుంది. తనకంటూ ఉన్న ఈ బలమైన ఫాలోయింగ్‌ను, అభిమానులకు ఇలా సబ్‌స్క్రిప్షన్ పేరిట కొత్త ఆదాయ వనరుగా మార్చుకుంటోంది. ప్రస్తుతం ఈ అంశంపైనే భారీ స్థాయిలో చర్చలు నడుస్తున్నాయి. ఈ సబ్‌స్క్రిప్షన్ విషయమై పోలీసులకు కూడా ఫిర్యాదులు అందుతున్నట్లుగా తెలుస్తోంది. ఆల్రెడీ విష్ణు ప్రియపై కేసు కూడా నమోదైంది. మరి, ఈ విధానానికి అంతం, అదుపు.. ఏ రూపంలో ఉంటుందనేది తెలియాలంటే మాత్రం వేచి చూడాల్సిందే.

# చిరుతో బాబీ సినిమా.. నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగెటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.

# ఎన్టీఆర్, నీల్ సినిమాలో తల్లిగా కాజోల్





అగ్ర హీరో ఎన్టీఆర్ నటిస్తున్న పీరియాడిక్ పానిండియా యాక్షన్ డ్రామా 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్). ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే గుర్తుండిపోయేలా ఈ సినిమాను దర్శకుడు ప్రశాంత్‌నీల్ తెరకెక్కిస్తున్నారని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో ఎన్టీఆర్ పాత్ర నెవర్ బిఫోర్ అనే స్థాయిలో ఉంటుందని తెలుస్తున్నది. కథ డిమాండ్ మేరకు ఈ సినిమా కోసమే భారీగా బరువు తగ్గారు తారక్. ఇప్పటివరకూ కర్ణాటకలోనూ విదేశాల్లోనూ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రస్తుతం భాగ్యనగరంలో చిత్రీకరణ జరుగుతున్నది. 1969 కాలంలో చైనా, బూటాన్, ఇండియా సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, తల్లి సెంటిమెంట్ ఈ సినిమాకు ప్రధాన బలమని, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో ఎన్టీఆర్ తల్లిగా సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ నటిస్తున్నారని, అలాగే మలయాళ నటుడు టివినో థామస్ కీలక పాత్రలో కనిపించి అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తారని మేకర్స్ చెబుతున్నారు. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈచిత్రానికి సమర్పణ: ఎన్టీఆర్ ఆర్ట్స్.

# నటిస్తున్నానంతే.. భయపడకు



శారీరకంగా ఎన్ని రకాల సమస్యలు ఉన్నా అనుకున్న సమయానికి షూటింగులకు హాజరు కావాల్సిన పరిస్థితి సినిమా వాళ్లది. ముఖ్యంగా ఈ విషయంలో కథానాయికలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తాజాగా ఓ బిడ్డకు జన్మనిచ్చిన బాలీవుడ్ భామ కియారా ఆద్వానీ ఈ విషయంపై ఆసక్తికరంగా మాట్లాడారు. 'నాకు ప్రెగ్నెన్సీ ఎప్పుడు ఖరారైంది? షూటింగులను ఎలా మేనేజ్ చేశాను? అనే విషయాలపై చాలామందికి పలు అనుమానాలున్నాయి.

వారందరికీ క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. గర్భందాల్చిన ఏడో నెల వరకూ నేను నటిస్తూనే ఉన్నా. ఈ విషయం నా దర్శక, నిర్మాతలకు మాత్రమే తెలుసు. షాట్ ముగియగానే కారవాన్‌లోకి వెళ్లి, కడుపులో ఉన్న నా బిడ్డతోమాట్లాడేదాన్ని. 'కేవలం నటిస్తున్నానంతే.. భయపడకు' అంటూ నా బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని. 'వార్2'లో బికినీ సీన్‌పై కూడా చా లా వార్తలొచ్చాయి.

ఆ టైమ్‌లో నేను ప్రెగ్నెంట్ కాబట్టి, ఏఐ ద్వారా ఆ సీన్స్ మేనేజ్ చేశారని చాలా మంది రాశారు. అందులో ఏ మాత్రం నిజం లేదు. ఆఫిజిక్ నాదే. బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ పాటిస్తే ఆ రూపం వచ్చింది. అయితే.. ఆ సీన్స్ తీసేటప్పుడు నేను రెండో నెల గర్భిణిని. కాబట్టే తేడా కనిపించలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కియారా అద్వానీ. ప్రస్తుతం 'కేజీఎఫ్'ఫేం యష్ 'టాక్సిక్' సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

# బాడీ షేమింగ్‌తో నరకం చూశా..





ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తెగా ప్రేక్షకులకు పరిచయమైన సుప్రిత ఇటీవల తన వ్యక్తిగత జీవితంలోని కఠిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సోషల్ మీడియా స్టార్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, ప్రస్తుతం హీరోయిన్‌గా సినీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రిత, సోషల్ మీడియాలో ఎదురైన విమర్శలు, బాడీ షేమింగ్ కామెంట్లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు. బరువు తగ్గాలనే ఆరాటంలో తాను అనుసరించిన తప్పుడు ఆహారపు అలవాట్లు తన ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాయని వెల్లడించారు.రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తర్వాత ఒక్కసారిగా హెవీ ఫుడ్ తీసుకునేదాన్ని. దీంతో వాంతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చాయి. 15 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. నీళ్లు తాగినా కూడా పడని పరిస్థితి. ఆ నొప్పి తట్టుకోలేక ఒక దశలో 'నన్ను చంపేయండి' అని అమ్మను అడిగాను అంటూ తన అనుభవాన్ని వివరించారు. ఈ ఘటన తనను మానసికంగా కూడా తీవ్రంగా ప్రభావితం చేసిందని చెప్పారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్న సుప్రిత తన కెరీర్‌పై స్పష్టతతో ముందుకు సాగుతున్నారు. కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితం కాకుండా, మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలు వస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటించడానికి సిద్ధమని తెలిపారు. ఇక అగ్ర హీరోల సినిమాల్లో కూడా తాను నటించాలనే ఆసక్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ సినిమాల్లో చెల్లెలి పాత్రలు వచ్చినా చేయడానికి రెడీ అని చెప్పారు. అయితే తనకు ఇష్టమైన విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేని సరసన అలాంటి పాత్రలు చేయడం కష్టమని సరదాగా వ్యాఖ్యానించారు. సుప్రిత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తల్లి ప్రోత్సాహంతో నటనలో శిక్షణ తీసుకున్న ఆమె, ఇప్పటికే కొన్ని సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరించారు. బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ చౌదరి సరసన నటిస్తున్న 'చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. 2019లో 'మనీ మైండెడ్ గర్ల్ ఫ్రెండ్' షార్ట్ ఫిల్మ్‌తో ప్రారంభమైన సుప్రిత ప్రయాణం, ఇప్పుడు వెండితెరపై మరింత బలంగా కొనసాగుతోంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే దిశగా ఆమె అడుగులు వేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com